www.prajaswaramdaily.com

# ప్రజాస్వరం

PRAJASWARAM

తెలుగు దినపత్రిక

మెదక్ | సంపుటి : 17 | సంచిక : 292 | పేజీలు : 8 | వెల : 1

Circulated By : Hyderabad- Medak - Sangareddy - Nalgonda - Warangal - Nizamabad- Vijayawada- Guntur - Vizag - Adilabad- kurnool | మంగళవారం 02-07-2024



MHR TV

www. mhrtv.com




- అమల్లోకి మూడు కొత్త క్రిమినల్ చట్టాలు
- న్యాయ సంహిత, సాక్ష్య అధినియమ్, నాగరిక్ సురక్షా సంహిత
- జీరో ఎఫ్ఐఆర్, ఆన్ లైన్‌లో ఫిర్యాదు
- మైనర్‌పై గ్యాంగ్ రేప్‌నకు మరణశిక్ష
- రాజద్రోహం స్థానంలో.. దేశ ద్రోహం
- ట్రాకింగ్ నెట్ వర్క్ తో దేశంలోని అన్ని పోలీస్ స్టేషన్ల అనుసంధానం
- ఢిల్లీ కమలా మార్కెట్ పోలీస్ స్టేషన్‌లో తొలి ఎఫ్ఐఆర్ నమోదు
- బ్రిటిష్ కాలం చట్టాలకు చరమగీతం




# స్వదేశీ చట్టం

# న్యాయానికి పట్టం

**న్యూఢిల్లీ, జూలై1 :** కొత్త క్రిమినల్ చట్టాలు అమల్లోకి వచ్చిన వేళ కేంద్ర హోం మంత్రి అమిత్ షా లోక్ సభలో సమావేశాల సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. బ్రిటిష్ కాలం నాటి చట్టాలకు ముగింపు పలికామని వెల్లడించారు. ఇప్పటి నుంచి స్వదేశీ చట్టాలే కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాజ్యాంగ స్ఫూర్తితోనే వీటిని రూపొందించినట్లు తెలిపారు. పూర్తి స్థాయిలో అమల్లోకి వచ్చాక ఇవి ఆదర్శంగా నిలుస్తాయని ధీమా వ్యక్తం చేశారు. దేశంలోని ఎన్నో వర్గాలకు న్యాయం జరిగే విధంగా వీటిని సిద్ధం చేసినట్టు వివరించారు. పాత చట్టాలు శిక్షలకే ప్రాధాన్యం ఇస్తే ఈ కొత్త చట్టాలు మాత్రం పూర్తిగా న్యాయం చేయడంపైనే దృష్టి పెడతాయని స్పష్టం చేశారు.

న్యాయ వ్యవస్థలో సమూల మార్పులు తెచ్చేందుకు ఈ చట్టాలను రూపొందించారు. ఇండియన్ పీనల్ కోడ్ (ఐపీసీ), క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, ఇండియన్ ఎవిడెన్స్ యాక్ట్ ప్లేస్ లో న్యాయ సంహిత, సాక్ష్యా అధినియమ్, నాగరిక్ సురక్షా సంహితను తీసుకువచ్చారు. బ్రిటిష్ కాలం చట్టాలకు ముగింపు పలికేలా కీలక మార్పులను కేంద్రం తీసుకొచ్చింది. జీరో ఎఫ్ ఐఆర్ తో పాటు ఆన్‌లైన్ లో ఎక్కడి నుంచైనా పోలీసులకు ఫిర్యాదు చేసే అవకాశం ఉంటుంది. ఎస్ఎంఎస్ ద్వారా సమన్లు పంపడం, నేర సంఘటనలను తప్పనిసరి వీడియోగ్రఫీ చేయాలన్న నిబంధన రానున్నది. దాదాపు 163 ఏళ్లుగా ఉన్న చట్టాల స్థానంలో కొత్త చట్టాలు రాబోతున్నాయి. ఉగ్రవాదానికి సరైన నిర్వచనంతో పాటు రాజద్రోహం పదం తొలగించి.. న్యాయ సంహితలో దేశద్రోహం అనే కొత్త పదం చేర్చారు. ఈ సమాజంలో నేరాలను తొందరగా పరిష్కరించేందుకు మార్పులు ఉపయోగపడతాయని కేంద్రం చెబుతోంది. శిక్షలు విధించడం కంటే కూడా న్యాయం అందించడానికి ఎక్కువ ప్రాధాన్యం లభిస్తుందని అంటున్నారు. అందరికీ న్యాయం అనే ఉద్దేశంతో కొత్త చట్టాలను పూర్తి సవరణలతో తీసుకొచ్చారు. ఏదైనా క్రిమినల్ కేసుల్లో విచారణ ముగిసిన 45 రోజుల్లో తీర్పు ఇవ్వాలి. 60 రోజుల్లోపు చార్జిషీట్ దాఖలు చేయాలని స్పష్టంగా పేర్కొన్నారు. లైంగిక దాడి బాధితుల స్టేట్ మెంట్‌ను కుటుంబ సభ్యుల పర్యవేక్షణలో మహిళా పోలీసు మాత్రమే రికార్డ్ చేయాలని చట్టం చేశారు. బాధితురాలి వైద్య నివేదికలు 7 రోజుల్లో ఇవ్వాలని, పిల్లలను అమ్మడాన్ని, కొనడాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తున్నట్టు చట్టంలో మిగతా 2లో..



- విద్యుత్ కమిషన్ రద్దుపై హైకోర్టు తీర్పు
- నిబంధనల మేరకే వ్యవహరిస్తుందని ఏజీ వాదనలు
- విచారణ కొనసాగించవచ్చని కోర్టు ఆదేశం

## కేసీఆర్ పిటిషన్

# కొట్టివేత

2

- నల్లగొండ నడిబొడ్డున అనుమతుల్లేకుండా నిర్మించారు
- నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలంలో ఏర్పాటు
- మున్సిపల్ కమిషనర్ కు మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశం

3



## బీఆర్ఎస్ ఆఫీసును

# కూల్చేయండి

## రేవంత్‌పై విశ్వాసం లేదు



- సొంత పార్టీలోనే 38 మంది ఎమ్మెల్యేలు వ్యతిరేకం?
- రోజురోజుకు అసమ్మతి గళం పెరుగుతుంది
- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి

3



పింఛన్లు పంపిణీ చేసిన అనంతరం ఓ వృద్ధురాలితో మాట్లాడుతున్న చంద్రబాబు

## పింఛన్ల పండుగ

- లబ్ధిదారుల ఇంటికెళ్లి స్వయంగా అందజేసిన ఏపీ సీఎం చంద్రబాబు
- ఉదయం 6.20 గంటలకు పెనుమాక గ్రామంలో పంపిణీ
- ఎన్నికల హామీ మేరకు పెంచిన పింఛన్ల అమలు
- రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభించిన ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు

3

- ఇదే ప్రధానమంత్రి మోదీ నినాదం
- ఆయన పాలనంతా లీకేజీల మయం
- ఈడీ, సీబీఐ,ఐటీని ఇష్టారీతిన వాడుకుంటున్నారు
- ప్రభుత్వాలను పడగొట్టడం, నేతలను కొనడం కామనైంది
- ఏఐసీసీ ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే ధ్వజం
- నీట్ లీకేజీపై దద్దరిల్లిన లోక్‌సభ
- చర్చకు అనుమతించక పోవడంతో విపక్షాల వాకౌట్

3



# చందా దేవో.. దందా కరో

## ఆర్టీసీ స్మార్ట్ కార్డులు

- 'మహాలక్ష్మి' మహిళలకు అందించేందుకు ఆర్టీసీ చర్యలు
- ఉచిత ప్రయాణం మరింత సౌకర్యవంతంగా చేయాలని యోచన

2



**అర్ధరాత్రి కూలిన బతుకులు**

మిద్దె కూలడంతో ఒకే కుటుంబంలో నలుగురు మృతి 3

**జలపాతంలో ఆరుగురు గల్లంతు**

మహారాష్ట్ర లోనావాలా డ్యామ్ విహారయాత్రకు వెళ్లిన కుటుంబం 2



# ఆర్టీసీ స్మార్ట్ కార్డులు

**'మహాలక్ష్మి' మహిళలకు అందించేందుకు ఆర్టీసీ చర్యలు**

**ఉచిత ప్రయాణం మరింత సౌకర్యవంతంగా చేయాలని యోచన**

**హైదరాబాద్, జులై 1, (ప్రజాస్వరం):** మహాలక్ష్మి పేరుతో తెలంగాణలో మహిళలకు అందిస్తున్న ఉచిత బస్ ప్రయాణం మరింత సౌకర్యవంతంగా సాగేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇప్పటికే ప్రభుత్వ గుర్తింపు కార్డు చూపించి మహిళలు ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. అందుకే దీన్ని మరింత సులభతరం చేసేందుకు ఆర్టీసీ ఆలోచన చేస్తోంది. ఉచిత ప్రయాణం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయాలని ఆర్టీసీ నిర్ణయించింది. త్వరలోనే లబ్ధిదారులకు ఈ కార్డులను అందుబాటు లోకి తీసుకొస్తారు. ఇప్పటి వరకు వివిధ వర్గాలకు అందజేస్తున్న బస్ పాస్ మాదిరిగానే ఈ మహాలక్ష్మి పథకం కార్డులు కూడా జారీ చేస్తారు. వీటిని కూడా మరింత స్మార్ట్ గా మార్చేందుకు ప్రయత్నాలు సాగుతున్నాయి. ఇకపై అన్ని బస్ పాస్ లు కూడా స్మార్ట్ గా మార్చేయనున్నారు. ఉచిత ప్రయాణలబ్ధిదారులకు స్మార్ట్ కార్డులు ఇవ్వడంతోపాటు చిల్లర సమస్యలను అధిగమించేందుకు డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్ ప్రవేశపెట్టనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ లోని బండ్లగూడ డిపోలోని కొన్ని బస్సుల్లో ఈ విధానం విజయవంతంగా అమలు అవుతుంది. దీన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయాలని చూస్తున్నారు అధికారులు డిజిటల్ పేమెంట్ కోసం ఇంటెలిజెంట్ టికెట్ ఇష్యూ మిషన్ పేరుతో ఐటిమ్స్ ను ప్రవేశ పెట్టింది. బండ్లగూడలోని బస్సులతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లే బస్సుల్లో దీన్ని మూడు నెలలుగా అమలు చేస్తున్నారు. అక్కడ ప్రయోగం విజయవంతం కావడంతోపాటు వేరే సమస్యలు రాకపోవడం, చిల్లర బాధలు కూడా తీరడంతో తెలంగాణ వ్యాప్తంగా దీన్ని ప్రవేశ పెట్టాలని భావిస్తున్నారు. డిజిటల్ పేమెంట్స్ ప్రవేశ పెట్టాలని ఆలోచనకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ 10.97 కోట్ల రూపాయలతో 13వేల ఐటిమ్స్ ను కొనుగోలు చేసింది. దీని ప్రకారం ప్రయాణికుడి వద్ద నగదు లేకపోయినా కార్డు, ఫోన్ పే, గూగుల్ పే లాంటి పేమెంట్స్ యాప్స్ ఉంటే చాలు. వాటి ద్వారా డబ్బులు చెల్లించి టికెట్ తీసుకునే వెసులుబాటు ఇకపై ఆర్టీసీ బస్సుల్లో రానుంది. వివిధ రాష్ట్రాల్లో అమలు అవుతున్న ఐటిమ్స్ పనితీరు అక్కడ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇతర అంశాలను తెలంగాణ ఆర్టీ అధికారులు పరిశీలించారు. బీహార్, ముంబై లాంటి ప్రాంతాల్లో విజయవంతంగా ఈ వ్యవస్థ అమలు అవుతుందని తేల్చారు. ఇక్కడ కూడా అమలు చేసే ఉద్దేశంతో పైలట్ ప్రాజెక్టు కింద కొన్ని బస్సుల్లో అమలు చేశారు. అక్కడ కూడా విజయవంతం కావడంతో ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. జులై ఆఖరిలో లేదా ఆగస్టు మొదటి వారంలో ఈ డిజిటల్ పేమెంట్స్ సిస్టమ్ తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో ప్రారంభంకానుంది. మొదటిసారిగా పదివేల బస్సుల్లో ఈ ఐటిమ్స్ వ్యవస్థను అమలు చేయనున్నారు. అదే టైంలో మహిళలకు మహాలక్ష్మి కార్డులు కూడా ఇవ్వనున్నారు.

# స్వదేశీ చట్టం.. న్యాయానికి పట్టం

(మొదటి పేజీ తరువాయి)
పొందుపరిచారు. మైనర్ పై గ్యాంగ్ రేప్ జరిగితే జీవిత ఖైదు లేదా మరణశిక్ష విధించే అవకాశం ఉంటుంది. 511 సెక్షన్ల స్థానంలో 358 సెక్షన్లు మాత్రమే ఉండేలా రూపొందించారు. అంతేకాకుండా 18 సెక్షన్లు రద్దు చేశారు. అలాగే సాక్ష్యాలను జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన డిజీ లాకర్ లో ఉంచనున్నారు. క్రైం అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్ వర్క్ తో దేశవ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లను అనుసంధానం చేశారు. సాక్ష్యాలను ఆన్ లైన్ లో పంపే అవకాశం ఉండనుంది. పెళ్లి చేసుకుంటానంటూ తప్పుడు వాగ్దానాలు ఇచ్చి లైంగిక సంబంధాలు పెట్టుకుని మహిళలను మోసం చేసేవారికి కఠిన నిబంధనలు ఉండనున్నాయి. కొత్త చట్టాల ప్రకారం మహిళలపై నేరాలకు బాధితులు కేసు పురోగతిపై 90 రోజులలోపు అప్ డేట్ పొందేందుకు వీలు ఉంటుంది. క్రిమినల్ కేసుల విచారణలో ఆలస్యం తగ్గించేందుకు కోర్టులు గరిష్ఠంగా 2 వాయిదాలు మంజూరు చేయాల్సి ఉంటుంది. ఆర్థిక నేరాల్లో నిందితుల ఆస్తులు, స్థిర, చరాస్తులను సీజ్ చేసే అధికారం పోలీసులకు కల్పించనున్నారు.

**ఇక జీరో ఎఫ్ఐఆర్**

జీరో ఎఫ్ఐఆర్, ఆన్ లైన్ లో ఫిర్యాదు, ఎస్ఎమ్మెఎస్ ద్వారా సమన్లు జారీ వంటి అత్యాధునిక పద్ధతులను కొత్త చట్టాల్లో చేర్చారు. ప్రజలకు న్యాయం చేయడమే ఏకైక ధ్యేయంగా కొత్త చట్టాలు రూపుదిద్దుకున్నాయి. భారతీయత ఉట్టిపడేలా కొత్త చట్టాలకు రూపకల్పన చేశారు. కాలం చెల్లిన బ్రిటిష్ వలస పాలన చట్టాలను వదిలి నేటి నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చాయి. త్వరలోనే భారత శిక్షా స్మృతి, నేర శిక్షాస్మృతి, సాక్షాధార చట్టాలను కనుమరుగు కానున్నాయి. వాటి స్థానంలో భారత పార్లమెంట్ ఆమోదించిన భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలు నేటి నుంచి అమల్లోకి రానున్నాయి. భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 ఏళ్లు దాటినా ఇప్పటికీ బ్రిటిష్ ప్రభుత్వం వాసనలు ఇంకా పోలేదు. దేశంలో ఇప్పటికీ బ్రిటిష్ వారు రూపొందించిన చట్టాలు, శిక్షలు అమలు చేస్తున్నారు. అప్పటి పరిస్థితులకు తగ్గట్లుగా వారికి అనుకూలంగా ఉండే విధంగా ఈ చట్టాలను రూపొందించారు. వలస పాలన నుంచి విముక్తి లభించినా...ఇప్పటికీ భారతీయులకు ఈ చట్టాల నుంచి విముక్తి లభించలేదు. వీటికి చరమగీతం పాడేందుకు గత ప్రభుత్వం హయాంలో మోదీ సర్కార్ కొత్తచట్టాలను రూపొందించగా పార్లమెంట్ ఆమోదించింది. ఇప్పటిక వరకు కొనసాగుతున్న ఐపీసీ, సీఆర్ పీసీ, భారత సాక్ష్యాధార చట్టాలు కనుమరుగుకానున్నాయి. వాటి స్థానంలో పార్లమెంట్ ఆమోదించిన బీఎన్ ఎస్,



బీఎన్ఎస్ఎస్, బీఎస్ఏ చట్టాలు ఆదివారం అర్ధరాత్రి నుంచి అమల్లోకి వచ్చాయి.

**కొత్త చట్టాలు.. ఢిల్లీలో తొలి ఎఫ్ ఐఆర్ నమోదు**

సోమవారం నుంచి అమలు లోకి వచ్చిన కొత్త చట్టాల కింద ఢిల్లీలో తొలి ఎఫ్ఐఆర్ నమోదు అయ్యింది. దేశంలో మూడు కొత్త క్రిమినల్ చట్టాలు భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం సోమవారం నుంచే అమల్లోకి వచ్చాయి. ఈ చట్టాల కింద తొలి ఎఫ్ఐఆర్, ఢిల్లీలోని కమలా మార్కెట్ పోలీస్ స్టేషన్లో నమోదైంది. ఓవర్ బ్రిడ్జి పక్కనే విక్రయాలు జరిపిన వీధి వ్యాపారిపై పోలీసులు కేసు నమోదు చేశారు.

# కేసీఆర్ పిటిషన్ కొట్టివేత

**విద్యుత్ కమిషన్ రద్దుపై హై కోర్టు తీర్పు**



**హైదరాబాద్, జులై 1, (ప్రజాస్వరం) :** బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ కు షాక్ తగిలింది. విద్యుత్ కమిషన్ ఏర్పాటు ను రద్దు చేయాలంటూ ఆయన దాఖలు చేసిన పిటిషన్ ను తెలంగాణ హైకోర్టు కొట్టేసింది. విద్యుత్ కమిషన్ ఏకపక్షంగా వ్యవహరిస్తోందంటూ కేసీఆర్ పిటిషన్ లో పేర్కొనగా.. నిబంధనల మేరకే విద్యుత్ కమిషన్ వ్యవహరిస్తోందని ఏజీ తెలిపారు. కేసీఆర్ పిటిషన్ కు విచారణార్హత లేదని వాదించారు. ఇరువర్గాల వాదనలు విన్న ఉన్నత న్యాయస్థానం.. ఏజీ వాదనలతో ఏకీభవించింది. కేసీఆర్ పిటిషన్ కొట్టేస్తూ.. విద్యుత్ కమిషన్ విచారణ కొనసాగించవచ్చని తెలిపింది.

బీఆర్ఎస్ హయాంలో విద్యుత్ కొనుగోళ్లలో అవకతవకలు జరిగాయంటూ ప్రభుత్వం జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి నేతృత్వంలో ఈ ఏడాది మార్చి 14న కమిషన్ వేసింది. యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్ గఢ్ – తెలంగాణ మధ్య విద్యుత్తు కొనుగోలు ఒప్పందాల్లో అక్రమాలు జరిగాయని ప్రభుత్వం చెబుతోంది. దీనికి సంబంధించి విచారణకు హాజరు కావాలని మాజీ సీఎం కేసీఆర్ కు విచారణ సంఘం నోటీసులు జారీ చేసింది. దీంతో విద్యుత్ కమిషన్ ఏర్పాటును కేసీఆర్ వ్యతిరేకించారు. నిబంధనల మేరకే విద్యుత్ కొను గోళ్లు జరిగాయని.. కమిషన్ ఏర్పాటు సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్ మీట్స్ పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. ఆ కమిషన్ రద్దు చేయాలని గులాబీ బాస్ హైకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్ పై విచారించిన న్యాయస్థానం సోమవారం తాజాగా తీర్పు వెలువరించింది.

పద్ధతి ప్రకారమే విచారణ జరుగుతోందని ట్రాన్స్ కో, జెన్ కో అధికారుల్ని కూడా కమిషన్ విచారించిందని.. ప్రభుత్వం తరపున ఏజీ సుదర్శన్ రెడ్డి హైకోర్టులో వాదనలు వినిపించారు. కేసీఆర్ పిటిషన్ కు విచారణ అర్హతే లేదని వాదించారు. ఇరు వర్గాల వాదనలు విన్న ధర్మాసనం కేసీఆర్ పిటిషన్ కొట్టేస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో విద్యుత్ కొనుగోళ్లపై విచారణ కొనసాగనుంది.

# జలపాతంలో ఆరుగురు గల్లంతు

**ముంబయి, జులై 1 :** జలపాతంలో పడి ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురు గల్లంతైన సంఘటన మహారాష్ట్ర లోనావాలా ప్రాంతంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓ కుటుంబంలో ఆరుగురు సభ్యులు సరదా కోసం విహార యాత్రకు వెళ్లారు. లోనావాలాలోని ఓ డ్యామ్ వద్దకు జలపాతాన్ని వారు వీక్షిస్తున్నారు. ప్రమాదవశాత్తు ఆరుగురు జలపాతంలో పడిపోయారు. నీటిలో కొట్టుకొని పోయి రిజర్వాయర్ లో మునిగిపోయారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని గజఈతగాళ్ల సహాయంతో గాలించగా మహిళ, ఇద్దరు బాలికల మృతదేహాలు లభ్యమయ్యాయని తెలిపారు. ముగ్గురు కోసం గాలిస్తున్నామని పోలీసులు పేర్కొన్నారు.



జలపాతం ప్రవాహంలో కొట్టుకుపోతున్న వ్యక్తులు

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వాలి

**వీలైనంత త్వరగా పరిష్కరించాలి**

**కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**

**ప్రజావాణిలో 370 దరఖాస్తుల స్వీకరణ**



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, జులై 1 (ప్రజాస్వరం):** ప్రజావాణి దరఖాస్తుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. సోమవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి జిల్లా కలెక్టర్, అధికారులతో కలిసి దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రజావాణి దరఖాస్తులను వెంటవెంటనే పరిష్కరించాలన్నారు. అలాగే హైదరాబాద్ నుంచి వచ్చే ప్రజా దర్బార్ కు సంబంధించిన దరఖాస్తులను క్లియర్ చేయాలని సూచించారు. ప్రజావాణి, ప్రజా దర్బార్ దరఖాస్తులను పెండింగ్లో పెట్టవద్దని పేర్కొన్నారు. ప్రజావాణికి మొత్తం 370 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కరీంనగర్ మున్సిపల్ కార్యాలయానికి 50, డీపీఓ కార్యాలయానికి 26, పోలీస్ కమిషనర్ కార్యాలయానికి 13, కరీంనగర్ ఆర్డీవో కార్యాలయానికి 16, హుజురాబాద్ ఆర్డీవో కార్యాలయానికి 11, ఎస్ఈ ఎన్పీడీసీఎల్ కార్యాలయానికి 16, మానకొండూర్ తహసిల్దార్ కార్యాలయానికి 18, కరీంనగర్ రూరల్ కార్యాలయానికి 14, వీణవంకలో 13, తిమ్మాపూర్ 11, కొత్తపెల్లి తహసీల్దార్ కార్యాలయానికి 10 దరఖాస్తులు వచ్చాయి. వీటిని పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.

**ధరణి పెండింగ్ దరఖాస్తులను యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలి**

ధరణి పెండింగ్ దరఖాస్తులను తహసీల్దార్లు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. తహసిల్దార్ లాగిన్ లో ఉన్న పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో 100% పూర్తి చేయాలని, వీటి పై నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని పేర్కొన్నారు. ఒక అప్లికేషన్ పెండింగ్లో ఉండవద్దని పేర్కొన్నారు. ఎంబీ రికార్డులు పూర్తి చేయండి. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులకు సంబంధించిన ఎంబీ రికార్డులను ఇంజనీరింగ్ అధికారులు వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అభివృద్ధి పనులు దాదాపు పూర్తి అయ్యాయని తెలిపారు. వీటికి సంబంధించిన ఎంబీ రికార్డులు వెంటనే పూర్తి చేయాలని పేర్కొన్నారు. రికార్డులు పూర్తి చేస్తేనే బిల్లులు మంజూరు అవుతాయని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లు త్వరలో అందిస్తామని చెప్పారు. ఇందుకు సంబంధించిన మెజర్మెంట్లు పక్కగా తీసుకోవాలని విద్యాశాఖ అధికారులకు సూచించారు.
ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్, డీఆర్ఓ పీ పవన్ కుమార్, కరీంనగర్, మానకొండూర్ ఆర్డీవోలు కే మహేశ్వర్, రమేష్ బాబు, కలెక్టరేట్ ఏవో సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# తగ్గిన కమర్షియల్ గ్యాస్ ధర



**న్యూ ఢిల్లీ జులై 1 :** ధరల మోతతో ఇబ్బంది పడుతున్న గ్యాస్ వినియోగదారులకు దేశీయ చమురు సంస్థలు ఉపశమనం కలిగించాయి. మరోసారి తగ్గిన కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధర.. తగ్గింది వాణిజ్య అవసరాలకు వినియోగించే ఎల్పీజీ సిలిండర్ ధరను తగ్గించాయి. 19 కేజీల సిలిండర్పై రూ.30 మేర తగ్గిస్తున్నట్లు ప్రకటించాయి. తగ్గిన ధరలు ముంబై, కోల్‌కతా, చెన్నై సహా దేశవ్యాప్తంగా నేటి నుంచి అంటే జులై 1వ తేదీ నుంచే అమల్లోకి వస్తాయని వెల్లడించాయి.చమురు సంస్థల నిర్ణయంతో దేశ రాజధాని ఢిల్లీలో రూ. 1,676గా ఉన్న వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధర రూ. 1,646కి తగ్గింది. అదేవిధంగా ముంబైలో రూ.1,629 నుంచి రూ.1,598కి తగ్గింది. ఇక చెన్నైలో రూ.1,840గా ఉన్న ధర ఇప్పుడు రూ.1,809కి పడిపోయింది. అదేవిధంగా కోల్‌కతాలో రూ.1,787 ఉన్న కమర్షియల్ సిలిండర్ ధర రూ.1,756కి తగ్గింది. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. కాగా, వరుసగా గత రెండు నెలల నుంచి కమర్షియల్ సిలిండర్ ధరలు తగ్గుతూ వస్తున్న విషయం తెలిసిందే. జూన్1న ఎల్‌పీజీ రేటు దాదాపు రూ.69 తగ్గగా, మే 1న సిలిండర్‌పై రూ.19 తగ్గింది. ఇక 14.2 కిలోల గృహ వినియోగ వంటగ్యాస్ ధరలు యథాతథంగా కొనసాగుతున్నాయి

# గ్రేటర్ లో కంటోన్మెంట్ విలీనం

**ఆమోదం తెలిపిన కేంద్ర ప్రభుత్వం**

**విధివిధానాలకు సంబంధించి ఉత్తర్వులు జారీ**

**హైదరాబాద్, జులై 1, (ప్రజాస్వరం)** ఎట్టకేలకు సికింద్రాబాద్ కంటోన్మెంట్ వాసుల కోరిక నెరవేరింది. కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని సివిల్ ఏరియాను జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. దీనికి సంబంధించిన విధి విధానాలకు సంబంధించి తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. వీటి ప్రకారం పౌర ప్రాంతాలను విలీనం అవుతాయి. ప్రజలకు సంబంధించిన మౌలిక సదుపాయాలన్నీ జీహెచ్ఎంసీకి బదిలీ అవుతాయి. మిలటరీ స్టేషన్ మినహా కంటోన్మెంట్ లోని నివాస ప్రాంతాలకు జీహెచ్ఎంసీ పరిధి విస్తరించనుంది. దీని ప్రకారం కేంద్ర ప్రభుత్వం పేరిట హక్కుగావున్న భూములు, ఆస్తులు కేంద్రానికే దక్కనున్నాయి. ఆయా ప్రాంతాలను విభజించేటప్పుడు బలగాల భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వనున్నారు. విలీనం ప్రక్రియను పూర్తి చేయాలని రక్షణశాఖ అదనపు డైరెక్టర్ జనరల్ హేమంత్ యాదవ్ ఈనెల 28న బోర్డు సీఈవోకు ఉత్తర్వులు జారీ చేశారు. కేంద్రం ఉత్తర్వులు ప్రకారం సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలోని దాదాపు 2,670 ఎకరాల భూమి జీహెచ్ఎంసీకి బదిలీ కానుంది. అందులో 350 రెసిడెన్షియల్ కాలనీలు, 16 బజార్లు, 414 ఎకరాల కేంద్ర ప్రభుత్వ భూమి, 501 ఎకరాల లీజుకు తీసుకున్నవి ఉన్నాయి. ప్రస్తుతం 260 ఎకరాల ఖాళీ భూములున్నాయి. బ్రిటీష్ కాలం నుంచి ఇప్పటివరకు కొనసాగుతున్న కంటోన్మెంట్ బోర్డులన్నింటినీ రద్దు చేసి మున్సిపాలిటీల్లో విలీనం చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అందుకు సంబంధించిన మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఇటీవలే కేంద్ర రక్షణ శాఖకు లేఖ రాశారు. ఈనెల 25 కేంద్ర రక్షణ శాఖ కార్యదర్శి రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ లోనూ విలీన ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయం ప్రకారం కేంద్ర రక్షణ శాఖ అందుకు సంబంధించిన విధి విధానాలపై లేఖ రాశారు. దీని ప్రకారం కంటోన్మెంట్ లోని సివిల్ ఏరియాలను జీహెచ్ఎంసీలో విలీనం చేస్తారు.

అక్కడి ప్రజలకు నిర్దేశించిన సౌకర్యాలు, మౌలిక వసతులన్నీ ఉచితంగా జీహెచ్ఎంసీకి బదిలీ చేస్తారు. కంటోన్మెంట్ బోర్డుల ఆస్తులు, అప్పులన్నీ మున్సిపాలిటీకి బదిలీ అవుతాయి. అక్కడ ఇప్పటికే లీజులు ఇచ్చినవి కూడా మున్సిపాలిటీకి బదిలీ అవుతాయి. మిలిటరీ స్టేషన్ మినహా కంటోన్మెంట్ లోని నివాస ప్రాంతాలకు జీహెచ్ఎంసీ పరిధి విస్తరిస్తుంది. తన పరిధిలో ఉన్న వాటిపై పన్నులను విధిస్తుంది. కేంద్ర ప్రభుత్వం పేరిట హక్కుగా ఉన్న భూములు, ఆస్తులు కేంద్రానికే దక్కుతాయి. ఈ ప్రాంతాలను విభజించేటప్పుడు, సాయుధ దళాల భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్రం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, కంటోన్మెంట్ బోర్డు బాధ్యులకు ఉన్న సందేహాలను నివృత్తి చేసి, తదుపరి కార్యాచరణ చేపట్టాలని సూచించింది. ప్రజల నుంచి అభ్యంతరాలు తీసుకునేందుకు ఎనిమిది వారాల వ్యవధి ఉంటుంది.దీనికి సంబంధించిన కమిటీ రిపోర్టు ఇచ్చాక తుది నిర్ణయం తీసుకుంటామని కంటోన్మెంట్ అధికారులు చెబుతున్నమాట. కంటోన్మెంట్ బోర్డును జీహెచ్ఎంసీలో విలీనం చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేయని ప్రయత్నం లేదు. ఢిల్లీ వెళ్లిన ప్రతీసారి రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ తో పలుమార్లు భేటీ అయ్యారు. మార్చి ఐదున తెలంగాణకు వచ్చిన ప్రధాని నరేంద్రమోదీని కలిసిన సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి ఆదేశాలు జారీ అయ్యాయి

# 20వేల మందికి పాలిటెక్నిక్ సీట్లు కేటాయింపు

**జూన్ 30 పూర్తైన మొదటి విడుత కౌన్సెలింగ్**

**ఈ నెల 2 నుంచి రెండో విడుత ప్రారంభం**

**15 వ తేదీ నుంచి తరగతుల నిర్వహణ**

**హైదరాబాద్, జులై 1, (ప్రజాస్వరం):** తెలంగాణలో పాలిటెక్నిక్ కళాశాలల్లో ప్రవేశాలకు సంబంధించిన మొదటి విడత సీట్ల కేటాయింపు ప్రక్రియ జూన్ 30న ముగిసింది. కౌన్సెలింగ్ ద్వారా తొలిదశలో 20,890 సీట్లు భర్తీ అయ్యాయి. అభ్యర్థులు వెబ్ సైట్ ద్వారా సీటు కేటాయింపు పత్రాలను డౌన్ లోడ్ చేసుకోవచ్చు. అభ్యర్థులు తమ లాగిన్ ఐడీ నెం, పాలిసెట్ హాల్ టికెట్ నెంబరు, పుట్టినతేదీ తదితర వివరాలు నమోదుచేసి అలాట్ మెంట్ ఆర్డర్ పొందవచ్చు. సీట్లు పొందిన విద్యార్థులు జులై 4లోగా నిర్ణీత ఫీజు చెల్లించి, సంబంధిత కళాశాలలో సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. మొదటి విడతలో సీట్లు దక్కని విద్యార్థులు, కౌన్సెలింగ్ లో పాల్గొనలేక పోయినవారు తుది విడత కౌన్సెలింగ్ లో పాల్గొనవచ్చు. జులై 15 నుంచి పాలిటెక్నిక్ విద్యార్థులకు విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. జులై 17 వరకు ఓరియంటేషన్ తరగతులు నిర్వహించి, జులై 18 నుంచి తరగతులు ప్రారంభించనున్నారు.

రాష్ట్రవ్యాప్తంగా 113 పాలిటెక్నిక్ కళాశాలలో మొత్తం 28,931 సీట్లు అందుబాటులో ఉన్నాయి. తొలివిడత కౌన్సెలింగ్ ద్వారా 20,890 సీట్లు భర్తీకాగా.. 8,041 సీట్లు మిగిలిపోయాయి. మొత్తం సీట్లలో కేవలం 72.21% మాత్రమే భర్తీ అయ్యాయి. నాలుగు పాలిటెక్నిక్ కాలేజీలలో 100 శాతం సీట్లు భర్తీఅయ్యాయి. ఇందులో 3 ప్రభుత్వ కాలేజీలు, ఒకటి ప్రైవేటు కాలేజీ ఉంది. ఇక మిగిలిపోయిన సీట్లలో 57 ప్రభుత్వ కాలేజీలలో 1941 సీట్లు, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీలో 6,100 సీట్లు మిగిలిపోయాయి. ఈడబ్ల్యూఎస్ కోటాలో 658 సీట్లు భర్తీ అయ్యాయి. జులై 7 నుంచి రెండో విడత కౌన్సెలింగ్.. ఇక జులై 7 నుంచి 16 మధ్య రెండో విడత పాలిసెట్ కౌన్సెలింగ్ నిర్వహించనున్నారు. వెబ్ఆప్షన్ల నమోదుకు జులై 9 నుంచి అవకాశం కల్పించనున్నారు. ఆప్షన్లు నమోదుచేసుకున్నవారికి జులై 13న సీట్లను కేటాయించనున్నారు. సీట్లు పొందినవారు జులై 16లోగా సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాల్సి ఉంటుంది. జులై 21 నుంచి ఇంటర్నల్ స్లైడింగ్ అవకాశం కల్పించనున్నారు. జులై 24లోపు సీట్లను కేటాయించి.. జులై 23న స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలను విడుదల చేయనున్నారు.

**కౌన్సెలింగ్ఇలా..**

- ♦ పాలిసెట్ రెండో విడత కౌన్సెలింగ్ ప్రారంభం: 07.07.2024.
- ♦ వెబ్ ఆప్షన్ల నమోదు: 09.07.2024 నుంచి.
- ♦ పాలిసెట్ రెండో విడత సీట్ల కేటాయింపు: 13.07.2024.
- ♦ ఇంటర్నల్ స్లైడింగ్: 21.07.2024.
- ♦ స్పాట్ అడ్మిషన్లకు మార్గదర్శకాలు: 23.07.2024.



పాలిసెట్–2024 ప్రవేశ పరీక్ష ర్యాంకు ఆధారంగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాలిటెక్నిక్ కాలేజీల తోపాటు, ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ, పీవీ నరసింహారావు వెటర్నరీ వర్సిటీ, కొండా లక్ష్మణ్ హార్టికల్చర్ యూనివర్సిటీలో ఇంజినీరింగ్, నాన్ – ఇంజినీరింగ్ డిప్లొమా కోర్సులు, అగ్రికల్చర్, హార్టికల్చర్, యానిమల్ హస్బెండరీ, ఫిషరీస్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పించనున్నారు. ఈ ఏడాది మే 24న పాలిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే. రాష్ట్రవ్యాప్తంగా 259 కేంద్రాల్లో పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షకు మొత్తం 92,808 వేల మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షకు దరఖాస్తు చేసుకున్నవారిలో 82,809 మంది విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారు. గతేడాది 1.05 లక్షల మంది విద్యార్థులు పోటీపడగా.. ఈ సారి 92 వేలకు పైగా విద్యార్థులు పరీక్షకు దరఖాస్తు చేసుకున్నారు. పాలిసెట్ పరీక్ష ఫలితాలను జూన్ 3న విడుదల చేశారు. ఫలితాల్లో మొత్తం 84.20 శాతం ఉత్తీర్ణత నమోదైంది. మొత్తం 69,728 మంది అర్హత సాధించారు. ఎంపీసీ విభాగంలో 84.20 శాతం, ఎమ్ బైపీసీలో 82.48 శాతం విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పాలిసెట్ పరీక్షకు 46,319 మంది బాలురు హాజరుకాగా.. 37,269 మంది (80.47 శాతం) అర్హత సాధించారు. ఇక 36,496 మంది బాలికలు పరీక్షకు హాజరుకాగా.. 32,459 మంది (88.94 శాతం) అర్హత సాధించారు.

# ప్రారంభమైన సామాజిక పింఛన్ల పంపిణీ

**విజయవాడ, జూలై 1, (ప్రజాస్వరం)**



అసెంబ్లీ ఎన్నికల్లో హామి ఇచ్చినట్టుగానే ఆంధ్రప్రదేశ్‌లో పెంచిన సామాజిక పింఛన్లు పంపిణీ ప్రారంభమైంది. ఉదయం ఆరు గంటలకే లబ్ధిదారుల ఇంటికి వెళ్లిన ముఖ్యమంత్రి చంద్రబాబు పింఛన్లు అందజేశారు. వారితో మాట్లాడి వారి కుటుంబ స్థితిగతులు తెలుసుకున్నారు. ఆ డబ్బులను వారు ఎలా ఉపయోగిస్తున్నారో అడిగారు. వారితో సుమారు అరగంట పాటు మాట్లాడారు. అనంతరం పింఛన్ డబ్బులను నేరుగా అందజేసి సచివాలయ సిబ్బందితో అధికారిక కార్యక్రమాలు పూర్తి చేశారు. ఉండవల్లి నివాసం నుంచి ఉదయం 5.45కి బయల్దేరిన ముఖ్యమంత్రి చంద్రబాబు పెనుమాక గ్రామానికి చేరుకున్నారు. అక్కడ ఇద్దరు లబ్ధిదారులకు 6.20 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ అందజేశారు. ఎస్టీ కాలనీలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి నేరుగా అందివ్వడంతో రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ కార్యక్రమం ప్రారంభమైంది.లబ్ధిదారులతో మాట్లాడిన చంద్రబాబు... పిల్లలను బాగా చదివించాలని అప్పుడే కుటుంబాలు బాగుపడతాయని సూచించారు. అలా చేయకుంటే వచ్చే జనరేషన్ కూడా పేదరికంలో ఉండిపోతుందన్నారు. రెండు కుటుంబాలతో చాలా సేపు మాట్లాడిన చంద్రబాబు వారి పిల్లలతో కూడా ముచ్చటించారు. బాగా చదువుకోవాలని సూచించారు. గుంటూరు జిల్లా పెనుమాకలోని ఎస్టీ కాలనీలో నివాసం ఉంటున్న బాణావత్ పాములు నాయక్ కుటుంబానికి చంద్రబాబు పింఛన్ అందజేశారు. పాముల నాయక్‌కు వృద్ధాప్య పింఛన్, ఆయన భార్యకి కూడా రాజధానిలో భూమిలేని వారికి ఇచ్చే పింఛన్, కూతురు సాయికి వింతంతు పింఛన్ అందజేశారు. పింఛన్ పంపిణీ తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు గ్రామంలోని మసీదు సెంటర్‌లో ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం పెంచిన పింఛన్‌తోపాటు మూడు నెలల బకాయిలను కూడా అందజేసినట్టు చెప్పారు. ప్రతి కుటుంబం తమ పిల్లలను చదివించుకుంటే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు చంద్రబాబు. తాను తొలి పింఛన్ ఇచ్చిన కుటుంబానికి ఇల్లు కట్టించి ఇచ్చే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. చుట్టూ పక్కా భవనాలు ఉంటే ఈ ఒక్క కుటుంబం మాత్రం పూరిగుడిసెలో ఉందన్నారు. అందుకే వారి సమస్యలను స్వయంగా తెలుసుకున్నట్టు చంద్రబాబు వెల్లడించారు.

**చెప్పాము.... చేశాము...**

ఏపీలో మొత్తం 65,18,496 మంది పింఛను లబ్ధిదారులు ఉన్నారు. జులై ఒకటో తేదీనే 90 శాతం లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేయాలని ఇప్పటికే ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించిన సంగతి తెలిసిందే. ఏపీ సీఎస్ నీరభ్‌కుమార్ ప్రసాద్ ఈ మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. విజయవాడలోని తన క్యాంపు ఆఫీసు నుంచి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సచివాలయ సిబ్బంది స్వయంగా లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేయనున్నారు. మచిలీపట్నం ఫత్తుల్లాబాద్ కు చెందిన సీమా ఫర్వీన్ (21) అనే దివ్యాంగురాలు సోమవారం (జులై 1న) ఏపీలో తొలి పెన్షన్ అందుకోనుంది. 100శాతం వైకల్యంతో మంచానికే పరిమితమైన సీమా ఫర్వీన్ కి గత వైసీపీ ప్రభుత్వం హయాంలో నిబంధనల పేరుతో ప్రతి నెల వస్తున్న పెన్షన్ ను నిలిపేసింది. దీనిపై ఎన్నికల ప్రచారంలో భాగంగా మచిలీపట్నం వచ్చిన చంద్రబాబు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫర్వీన్ కు పెన్షన్ ఇస్తామని హామీ ఇచ్చారు. ఈ క్రమంలో సోమవారం ఫర్వీన్ కు రూ.15వేల పెన్షన్ ను మంత్రి కొల్లు రవీంద్ర చేతుల మీదుగా అందజేయనున్నారు. మచిలీపట్నంకు చెందిన విభిన్న ప్రతిభావంతురాలు సీమ పర్వీన్ ఇంట్లో 300 యూనిట్లకు మించి విద్యుత్ వాడుతున్నారని వైకల్యంతో బాధపడుతున్న తన పెన్షన్ తొలగింపును చంద్రబాబు ప్రశ్నించారు. ఆనాడు బందరులో జరిగిన 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో వేదిక పైకి పర్వీన్‌ను కుటుంబ సభ్యులు తీసుకొచ్చారు. ప్రతిభావంతురాలైన సీమ పర్వీన్ కు ఇచ్చే పెన్షన్ తొలగించడానికి మనసెలా వచ్చిందని చంద్రబాబు విమర్శించారు. 18సంవత్సరాల వయసు వచ్చినా వైకల్యం కారణంగా తల్లిదండ్రులు చేతులపైనే పెరుగుతున్న ఆడబిడ్డ పెన్షన్ తొలగిస్తారా అంటూ అప్పుడు మండిపడ్డారు. ఇంట్లో 300 యూనిట్ల విద్యుత్ వాడారని పెన్షన్ కట్ చేయడమే ప్రభుత్వ సంక్షేమమా అని నిలదీశారు. ప్రస్తుతం టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి రావడంతో సోమవారం ఫర్వీన్ కు రూ.15వేల పెన్షన్ ను పంపిణీ చేయనున్నారుమొత్తం పింఛను లబ్ధిదారుల కోసం ప్రభుత్వం రూ.4,399.89 కోట్ల నిధులను విడుదల చేసింది. వీరిలో 90 శాతం మందికి ఒకటో తేదీనే పింఛను డబ్బులు అందించాలని అధికారులు సిబ్బందిని ఆదేశించారు. ఒకటో తేదీ రోజు పింఛను అందని వారికి 2వ తేదీన కచ్చితంగా అందజేయాలని స్పష్టం చేశారు. సోమవారం పింఛన్ల పంపిణీని స్వయంగా సీఎం చంద్రబాబు ప్రారంభించనున్నారు. తాడేపల్లి మండలం పెనుమాకలో ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేయనున్నారు. సీఎం ఇంటింటికి వెళ్లి పింఛన్లను పంపిణీ చేయడం ఇదే మొదటిసారి.

**పెరిగిన పెన్షన్లు..**

ఎన్నికల సమయంలో తాము అధికారంలోకి వస్తే పింఛన్లను రూ. 3,000 నుంచి రూ. 4,000 కు పెంచుతామని టీడీపీ హామీ ఇవ్వడం తెలిసిందే. అలాగే దివ్యాంగులకు రూ. 3,000 నుంచి రూ. 6,000కు పెంచుతామని చెప్పింది. అధికారంలోకి రాగానే ఇచ్చిన మాటను కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుంది. పింఛన్లను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. పెంచిన పింఛన్లను ఏప్రిల్ నుంచే ఇస్తామని కూడా హామీ ఇచ్చింది. దీంతో జూలై 1వ తేదీన వృద్ధులు, వితంతవులకు రూ. 4 వేల పింఛనుకు అదనంగా, ఏప్రిల్, మే, జూన్ నెలలకు గానూ రూ. 1,000 చొప్పున మొత్తం రూ. 7,000 లభించనుంది. దివ్యాంగులకు పెరిగిన పింఛన్ రూ. 6,000 అందజేయనున్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ఆర్థిక స్థితిపై ఓ అంచనాకు వచ్చిన చంద్రబాబు కేంద్ర సాయం కోసం ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ప్రతి మంగళవారం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉంది. దీని నుంచి బయటపడేందుకు విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు కొంత నిధులు సర్దుబాటు చేస్తే వెసులుబాటు వస్తుందని కేంద్రంతో చర్చించనున్నారు. ముఖ్యంగా అమరావతి, పోలవరం ప్రాజెక్టులను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న చంద్రబాబు వాటిని ఈ టెర్మ్‌లోనే పూర్తి చేయాలని భావిస్తున్నారు. మరీ ముఖ్యంగా పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు, నిధుల అంశంపై మాట్లాడనున్నారు. బడ్జెట్ ప్రవేశపెట్టే నాటికి కేంద్రం నుంచి ఏదో రూపంలో నిధులు రాబట్టుకునేలా ఈ టూర్ ఉంటుందని అంటున్నారు. సీఎం చంద్రబాబుతోపాటు మంత్రులంతా ఆయా శాఖల్లో ఉన్న నిధులు కొరతను చూసి నివ్వెరపోతున్నారు. డిప్యూటీ సీఎం అయితే తనకు జీతం వద్దని, ఆఫీస్ ఫర్నీచర్ కూడా ఇంటి నుంచే తెచ్చుకుంటానని ఛాంబర్‌లో మార్పులు కూడా అవసరం లేదని తేల్చేశారు. ఈ స్థాయిలో నిధుల కొరత ఉన్నప్పుడు అనవసరమైన ఖర్చు తగ్గించుకోవాలని మంత్రులు భావిస్తున్నారు. చంద్రబాబు కూడా పదే పదే ఇదే విషయాన్ని గుర్తు చేస్తున్నారు. ప్రభుత్వం చేసిన అప్పులతో అద్భుతాలు చేయడం చాలా సంక్లిష్టతో కూడుకున్నదని అన్నారు చంద్రబాబు. అసలు ఆ నిధులు ఎక్కడ ఎలా ఖర్చు పెట్టారో కూడా తెలియడం లేదని ఇంకా లెక్కలన్నీ తీస్తున్నామని ప్రజలకు తెలిపారు. లోతుగా వెళ్తే తప్ప ఎంత డ్యామేజీ జరిగిందో గుర్తు పట్టలేమన్నారు. ఆ పనిలోనే అధికారులు మంత్రులు ఉన్నారని ఆ వివరాల వస్తే ఆర్థిక స్థితిగతులపై శ్వేత పత్రం విడుదల చేస్తామని అభిప్రాయపడ్డారు.

# బీఆర్ఎస్ కార్యాలయాన్ని కూల్చివేయండి

**నల్గొండ, జూలై 1, (ప్రజాస్వరం)**

నల్లగొండ పట్టణం నడిబొడ్డున, అనుమతి లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ స్థలంలో నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆకార్యాలయాన్ని తక్షణమే కూల్చేయాలంటూ మున్సిపల్ కమిషనర్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశించారు. పేదవాడు సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే సవాలక్ష రూల్స్ రెగ్యులేషన్స్ పెడుతున్న మీరు.. 100 కోట్ల భూమిలో అనుమతి లేకుండా ఇంద్ర భవనం లాంటి పార్టీ ఆఫీస్ కడుతుంటే ఏం చేస్తున్నారని ఈ సందర్భంగా ఆయన ప్రశ్నించారు. ఇప్పటికే పలుమార్లు నోటీసులు ఇచ్చామని కమిషనర్ సమాధానం చెప్పగా.. నిబంధనల ప్రకారం వ్యవహరించాలి తక్షణమే కూల్చేయాలని మంత్రి ఘాటుగా స్పందించారు. అలాగే.. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా అనుమతుల్లేకుండా నిర్మించిన బీఆర్ఎస్ పార్టీ ఆఫీస్ వ్యవహారాన్ని మానిటర్ చేయాలని జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి కి సైతం సూచించారు.



# రేవంత్‌కు వ్యతిరేకంగా 38 మంది ఎమ్మెల్యేలు ?

**వరంగల్, జూలై 1, (ప్రజాస్వరం)**

గతేడాది జరిగిన ఎన్నికల్లో విజయంతో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ తొలిసారిగా అధికారంలోకి వచ్చింది. పార్టీలో సీనియర్లను కాదని, రేవంత్ రెడ్డిని అధిష్టానం సీఎం చేసింది. తెలంగాణ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయన సారథ్యంలోని కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి రాజుకుందా?.. లోక్‌సభ ఎన్నికల్లో ఆశించిన స్థాయిలో పార్టీకి సీట్లు రాకపోవడమే దీనికి కారణమా అంటే ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ అవుననే చెబుతోంది. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి పనితీరుపై సొంతపార్టీకి చెందిన ఎమ్మెల్యేలల్లోనే విశ్వాసం తగ్గిందని.. ఆయన అనుసరిస్తున్న విధానాలపై పలువురు ఎమ్మెల్యేలు అసంతృప్తితో ఉన్నారని బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి వరంగల్ పర్యటనలో చోటు చేసుకున్న ఘటనే దీనికి నిదర్శనమని పెద్ది సుదర్శన్ రెడ్డి స్పష్టం చేశారు.వరంగల్ బీఆర్ఎస్ భవన్‌లో మీడియాతో



మాట్లాడిన ఆయన .. సీఎం రేవంత్ రెడ్డి ఒంటెద్దు పోకడలను సొంత పార్టీ ఎమ్మెల్యేలే వ్యతిరేకిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం ఆ పార్టీలోని మెజార్జీ ఎమ్మెల్యేలకు ఇష్టం లేదన్నారు. సీఎం రేవంత్ పై సొంత పార్టీలోనే రోజురోజుకు అసమ్మతి గళం పెరుగుతుందని సుదర్శన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డి పనితీరు పట్ల ఆయన పార్టీ ఎమ్మెల్యేల్లోనే సగం మందికి పైగా విశ్వాసం తగ్గిందని అన్నారు. గెలిచిన 64 మందిలో కేవలం 26 మందే రేవంత్ రెడ్డి వైపు ఉన్నారంటూ కీలక వ్యాఖ్యలు చేశార.మిగతా 38 మంది ఎమ్మెల్యేలు రేవంత్ రెడ్డిని వ్యతిరేకిస్తున్నారని.. అందుకు నిదర్శనమే వరంగల్ లో ఎదురైన సంఘటన అని ఆయన తెలిపారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, శ్రీధర్‌బాబులకు మాత్రమే రేవంత్ రెడ్డి అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని ఆరోపించారు. అంటే.. మిగిలిన మంత్రులపై రేవంత్ రెడ్డికి నమ్మకం లేదా అని ప్రశ్నించారు. కేబినెట్ మంత్రుల్లో ఈ ఇద్దరు మంత్రులు మాత్రమే ఆయన తీసుకుంటోన్న నిర్ణయాలను స్వాగతిస్తున్నారని పెద్దిరెడ్డి విమర్శించారు. తన సొంత పార్టీలోనే ధిక్కార స్వరం పెరిగి పోయిందని, అందుకే తన వర్గాన్ని పెంచుకోవడానికి బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలకు కాంగ్రెస్ కండువా కప్పుతున్నారంటూ మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాలికి వదిలేసి పార్టీ ఫిరాయింపులపైనే పూర్తి దృష్టి కేటాయించారంటూ సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఈ కారణంగానే రాష్ట్రంలో క్రైం రేటు విపరీతంగా పెరిగిపోయిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో గంటకో హత్య జరుగుతుందని సుదర్శన్ రెడ్డి ఆవేదన చెందారు. రాష్ట్రంలో పాలన పూర్తిగా గాడి తప్పిందంటూ సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.

# అర్ధరాత్రి కూలిన మిద్దె



**మహబూబ్ నగర్, జూలై 1, (ప్రజాస్వరం)**

తెలంగాణలోని నాగర్ కర్నూల్ జిల్లాలో ఘోరం చోటుచేసుకుంది.. ఆదివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి ఇంటి మట్టి మిద్దె కూలి ముగ్గురు చిన్నారులతో సహా తల్లి ప్రాణాలు కోల్పోయింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ వనపట్ల గ్రామంలో జరిగింది.. అర్ధరాత్రి నిద్రిస్తున్న వారిపై భారీ మట్టిదిబ్బలు పడటంతో గొడుగు భాస్కర్.. భార్య గొడుగు పద్మ, పిల్లలు తేజస్వీని(6), వసంత(6), రుత్విక్(4) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. భాస్కర్ కు తీవ్ర గాయాలు కావడంతో జిల్లా అస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారని అధికారులు తెలిపారు.ఎప్పటిలాగే ఆదివారం రాత్రి భోజనం ముగించుకొని కుటుంబ సభ్యులు అందరూ నిద్రకు ఉపక్రమించారు. ముందు గదిలో గొడుగు భాస్కర్ తల్లిదండ్రులు పడుకోగా%ౌ% రెండవ గదిలో భాస్కర్ తన భార్య, ముగ్గురు పిల్లలతో కలిసి నిద్రించారు. అర్ధరాత్రి సుమారు రెండు గంటల సమయంలో ఒక్కసారిగా మిద్దె కూలీ మట్టి దిబ్బలు, దూలాలు వారిపై పడిపోయాయి. మట్టి దిబ్బల కిందే ముగ్గురు పిల్లలతో సహా తల్లి తుదిశ్వాస విడిచారు. మొదట తండ్రి భాస్కర్ సైతం ప్రాణాలు కోల్పోయాడని భావించారు. శరీరంలో కదలిక కనిపించడంతో స్థానికులు ఆయనకు సీపీఆర్ నిర్వహించారు. అనంతరం నాగర్ కర్నూల్ జిల్లా అస్పత్రికి తరలించారు. ప్రస్తుతం భాస్కర్ అక్కడే చికిత్స పొందుతున్నారు.దీంతో వనపట్ల గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ముగ్గురు చిన్నారులు, తల్లి మరణించడంతో కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది. కళ్లముందే ఆడుకుంటు తిరిగే చిన్నారులు విగతజీవులుగా పడి ఉండడాన్ని తట్టుకోలేక గ్రామస్థులు కన్నీరుమున్నీరయ్యారు. భారీ వర్షానికి ఇంటి మిద్దె కూలినట్లు చెబుతున్నారు.జిల్లా అస్పత్రిలో నలుగురు బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేశ్ రెడ్డి పరామర్శించారు. చికిత్స పొందుతున్న భాస్కర్ కు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం తరపున పరిహారం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.భారీ వర్షాలతో మట్టిమిద్దె బాగా తడిసిపోవడమే ప్రమాదానికి కారణమని పోలీసులు, గ్రామస్థులు అంచనా వేస్తున్నారు. ఇటువంటి మట్టె మిద్దెలు ఉన్నవాళ్లు, పురాతన ఇళ్లలో నివసించే వారు తక్షణమే ఖాళీ చేయాలని పోలీసులు సూచిస్తున్నారు.

# దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారింది

## ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలు

**న్యూ ఢిల్లీ, జూలై 1, (ప్రజాస్వరం)**



: ప్రధాని నరేంద్ర మోడీ ఒకప్పుడు పొత్తులను అప హాస్యం చేశారని, ఇప్పుడు అదే పొత్తులపైనే ఆధాం పడ్డారని ఎఐసిసి ప్రెసిడెంట్, ప్రతిపక్షనేత మల్లికార్జున ఖర్గే చురకలంటించారు. రాజ్య సభలో ప్రెసిడెంట్ ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా ఖర్గే మాట్లాడారు. మోడీ సినిమాలో అన్ని లీకేజీలే ఉన్నాయని, నీట్ యూజీ లీక్ చేశారని, నీట్ పిజి రద్దు చేశారని, అయోధ్య రామాలయం పైకప్పు నుంచి వర్షపు నీరు లీక్ అయ్యిందని దుయ్యబట్టారు. ఏటా 20 లక్షల ఉద్యోగాల మాట హామీ ఏమైందని, మోడీ ఎన్నికల ప్రచారంలో అబద్ధాలు చెప్పడంతో పాటు కుల, మత, భాషా పరంగా ప్రజలను రెచ్చగొట్టారని ధ్వజమెత్తారు.మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు 200కు పైగా ప్రసంగాలు ఇచ్చారని, మోడీ 117 ఎన్నికల ప్రచార సభలపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేశామని, కానీ ఇసి ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. పార్లమెంటు ఎన్నికల ముందు విపక్షాల అకౌంట్లు ఫ్రీజ్ చేశారని, విపక్షాల ప్రచారాన్ని ఎన్నో రకాలుగా అడ్డుకున్నారని, విపక్షాలను అణగదొక్కడం మోడీకి అలవాటుగా మారిందని ఖర్గే మండిపడ్డారు. చందా దేవో%ౌ% దందా ఖరో మోడీ సర్కార్ నినాదంగా మారిందని, ఇడి, సిబిఐ, ఐటిని ఇష్టం వచ్చినట్టు కేంద్ర ప్రభుత్వం వాడుకుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజా ప్రభుత్వాలు పడగొట్టడం నేతలను కొనడం కామన్‌గా మారిందని, ప్రభుత్వాలను పడగొట్టడం ప్రజాస్వామ్యానికి అవమానం కాదా? అని ప్రశ్నించారు. మహారాష్ట్ర, గోవా, మణిపూర్‌లలో ప్రభుత్వాలను పడగొట్టారని, ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని, కేజ్రీవాల్‌కు ఒక కేసులో బెయిల్ వస్తే మరో కేసులో అరెస్ట్ చేశారని, జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌ను అక్రమంగా అరెస్ట్ చేశారని ధ్వజమెత్తారు.

# నీట్‌పై చర్చకు విపక్షాలు పట్టు.. ప్రతిపక్ష సభ్యులు వాకౌట్

**న్యూఢిల్లీ, జూలై 1, (ప్రజాస్వరం)**

లోక్ సభలో సోమవారం 'నీట్' రచ్చ కాక పుట్టించింది. నీట్ పై చర్చ జరపాలని విపక్షాలు పట్టుబట్టగా, స్పీకర్ దానికి అనుమతి ఇవ్వలేదు. దాంతో ప్రతిపక్ష సభ్యులు వాకౌట్ చేశారు. నేడు లోక్ సభ ప్రారంభమయ్యాక రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చను అనురాగ్ ఠాకుర్ ప్రారంభించారు. సభ ప్రారంభమయ్యాక గందరగోళం చోటుచేసుకుంది.నీట్ పరీక్ష పేపర్ లీకేజీ విషయంపై చర్చ చేపట్టాలని ప్రతిపక్షాలు పట్టుపట్టాయి. ఎన్ టిఏ వైఫల్యంపై చర్చించాలని కాంగ్రెస్ ఎంపీ వాయిదా తీర్మానం నోటీసు ఇచ్చారు.రాహుల్ గాంధీ మైక్ స్విచ్ ఆఫ్ పై స్పీకర్ ఓం బిర్లా వివరణ ఇచ్చారు. నీట్ పై ఒకరోజు చర్చకు అవకాశం ఇవ్వాలని ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పీకర్ ను కోరారు. కాగా నీట్ అంశంపై బిఏసిలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని స్పీకర్ బిర్లా అన్నారు. నీట్ పై చర్చకు అనుమతించకపోవడంతో విపక్షాలు వాకౌట్ చేశాయి.

# పాస్ బుక్... ప్రమాణికం...



మహబూబ్ నగర్, జూన్ 29 (ప్రజాస్వరం) :

తెలంగాణలో రైతు రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామన్నారు. అలాగే రుణమాఫీకి తెల్ల రేషన్ కార్డు ప్రామాణికం కాదని తెలిపారు. రేషన్ కార్డు కేవలం కుటుంబాన్ని గుర్తించడం కోసమే అన్నారు. రైతులకు రూ.2 లక్షల వరకూ రుణమాఫీ చేస్తామన్నారు. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండు రోజుల్లో రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.దిల్లీలో మీడియాతో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి... రుణమాఫీపై నాలుగు రోజుల్లో మార్గదర్శకాలు విడుదల చేస్తామని చెప్పారు. రైతుల పంట రుణాల మాఫీకి రేషన్ కార్డు ప్రామాణికం కాదన్నారు. అయితే బంగారంపై తీసుకున్న రుణాలు మాఫీ కావని సీఎం స్పష్టం చేశారు. పాస్ బుక్ ఆధారంగానే రుణమాఫీ ఉంటుందన్నారు. రైతు రుణమాఫీ తర్వాత రైతుభరోసా ఇతర పథకాలపై దృష్టి పెడతామన్నారు. తెలంగాణ బడ్జెట్ ను వాస్తవ అంచనాలకు అనుగుణంగా రూపొందించాలని అధికారులకు సూచించామన్నారు. మండలాలు రెవెన్యూ డివిజన్ విషయంపై అసెంబ్లీలో చర్చించి కమిషన్ ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన వాస్తవాలను అసెంబ్లీ ముందుకు తెస్తామన్నారు. అసెంబ్లీలో చర్చించి డ్యాం సేఫ్టీ అథారిటీ నివేదిక, నిపుణుల సూచన మేరకు నిర్ణయం తీసుకుంటామన్నారు.రాష్ట్రంలో విద్యుత్ కోతలు లేవని, కేవలం పంపిణీలో అంతరాయాలు మాత్రమే ఉన్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు పథకంతో రెవెన్యూ పెరిగిందన్నారు. ప్రతి నెలా ఆర్టీసీకి రూ.350 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. ఉచిత బస్సు పథకం ద్వారా ఆక్యుపెన్సీ రేటు 30 శాతం నుంచి 80 శాతానికి పెరిగిందన్నారు. దీంతో ఆర్టీసీ నిర్వహణ నష్టాలు తగ్గాయన్నారు. గత అప్పులతో సంబంధం లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఆర్టీసీ లాభాల్లో నడుస్తుందన్నారు. మహిళలకు ఉచిత రవాణా సదుపాయంతో టెంపుల్ టూరిజం పెరిగిందన్నారు. దీంతో జీఎస్టీ ద్వారా ఆదాయం పెరిగిందని సీఎం రేవంత్ తెలిపారు. రాష్ట్ర ఖజానాకు ఆర్థిక భారం ఉన్నా కాంగ్రెస్ సర్కార్ సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. బీసీ కమిషన్ పదవీకాలం ముగుస్తుందని, కొత్త వారిని నియమించిన తరువాత కుల గణన చేస్తామన్నారు.గత ప్రభుత్వం వల్ల రాష్ట్రం రూ.7 లక్షల కోట్ల అప్పుల్లో ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ప్రతి నెల రూ. 7 వేల కోట్ల అప్పులు తీరుస్తున్నామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం 7 నుంచి 11 శాతం వడ్డీతో అప్పులు తెచ్చిందన్నారు. రుణభారం తగ్గించేందుకు రుణాల వడ్డీని తగ్గించుకునే పనిలో ఉన్నామన్నారు. ఒక్కశాతం తగ్గినా రూ. 700 కోట్లు ఆదా అవుతాయన్నారు. ఈ మేరకు కేంద్రంతో సంప్రదింపులు జరుపుతున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బడ్జెట్‌కు ముందే రాష్ట్రానికి కావాల్సిన అంశాలను కేంద్రం దృష్టిలో ఉంచి అధిక నిధులు పొందే ప్రయత్నం చేస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

# గుంటూరులో కోహినూర్ వజ్రం..?

గుంటూరు, జూలై 1, (ప్రజాస్వరం)

ఉమ్మడి గుంటూరు జిల్లాలోని బెల్లంకొండ మండలం కోళ్లూరులో కోహినూర్ వజ్రం దొరికిందని చరిత్ర చెబుతోంది. నిజాం నవాబు కోహినూర్ వజ్రాన్ని చూసి కోయి నహీ నూర్ అన్నాడని అదే కోహినూర్ గా మారిందని చరిత్రకారులు పుస్తకాల్లో రాశారు. అయితే ప్రస్తుతం ఆ ప్రాంతమంతా పులిచింతల ముంపులో మునిగిపోయింది. కోళ్లూరు తర్వాత అచ్చంపేట మండలం పుట్లగూడెంకు ఎక్కువ మంది వజ్రాల వేట కోసం వెళతారు. ఇక అటు, కృష్ణా జిల్లాలోని తీర ప్రాంతాల్లోనూ వేట సాగిస్తుంటారు.వేట షురూ.. తొలకరి జల్లులతో కొండ కోనల్లో వెదుకులాట ప్రారంభమైంది. తమ అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు సద్ది మూటలతో కొండ బాట పడుతున్నారు. కోహినూర్ అంత కాకపోయిన, కనీసం పదో వంతు వజ్రమైనా తమ కంట పడకపోతుందా అని జల్లెడ పడుతున్నారు. వారికి వీరికి దొరికిందన్న మాట చెవిన పడగానే తిరునాళ్లకు వెళ్లినట్లు తరలి వెళ్తున్నారు మిగిలిన జనం.అదేమీ కృష్ణా నది తీర ప్రాంతమేమీ కాదు.. కోహినూర్ వజ్రం దొరికిన చోటు అంతకంటే కాదు. అయినా ఆ కొండను స్థానికులతో పాటు ఇతర ప్రాంత వాసులు జల్లెడ పడుతున్నారు. అది పల్నాడు జిల్లా నకరికల్లు మండలం శ్రీరాంపురం కొండ ప్రాంతం. పొద్దున్నే క్యారేజ్ లో అన్నం తీసుకుని మరీ మహిళలు ఆ కొండ ఎక్కుతున్నారు. ఉదయాన్నే ప్రారంభమయ్యే వేట సూర్యుడు అస్తమించే వరకూ కొనసాగుతోంది. ఇక్కడ కొండల్లో వజ్రాలు దొరుకుతున్నాయన్న వార్తలు సోషల్ మీడియాను ఊపేస్తున్నాయి.ఈ ముచ్చట ఇక్కడ.. అక్కడ.. అంతటికి పాకడంతో.. స్థానికులతోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన ఆటోలు, బైక్‌ల్లో వచ్చి కొండపై వెదుకులాట ప్రారంభిస్తున్నారు. నకరికల్లు మండలంలోని గ్రామాల వాసులే కాకుండా పిడుగురాళ్ల, నర్సరావుపేట, సత్తెనపల్లి ప్రాంతాల నుండి కూడా వజ్రాల వేట కోసం వస్తున్నారు. కొంతమందికి వజ్రాలు దొరికాయన్న పుకార్లు షికారు చేస్తుండటంతో ఈ కొండకు వస్తున్న వారి సంఖ్య పెరిగిపోయింది. చేతిలో మట్టి తవ్వేందుకు చిన్న ఇనుప రాడ్డును పట్టుకుని గంటల కొద్దీ రాళ్లను ఏరుకుంటున్నారు. వాటిని తమ దగ్గర ఉన్న డబ్బాల్లో వేసుకుని తర్వాత వాటిని చెక్ చేయిస్తామని చెబుతున్నారు. పురుషుల కంటే మహిళలు అధిక సంఖ్యలో వస్తున్నారు.గత సీజన్ లో మాత్రం నకరికల్లు మండలం శ్రీరాంపురం వద్ద నున్న కొండపైకి వజ్రాల వేట కోసం వచ్చారు. దానికి కొనసాగింపుగా ఈ ఏడాది కూడా ఈ కొండ మీద పెద్ద సంఖ్యలో వజ్రాల వేట కొనసాగిస్తున్నారు. కొంతమేర రంగురాళ్లు దొరుకుతున్నాయన్న వాదన ఇక్కడికి వచ్చే వారి సంఖ్య పెరిగిపోతుంది. తొలకరి జల్లులతో ప్రారంభమయ్యే ఈ వేట మరో పది, పదిహేను రోజుల పాటు కొనసాగనుంది.

# దళారీలకు చెక్...

తిరుపతి, జూలై 1, (ప్రజాస్వరం)



తిరుమల శ్రీవారి దర్శనం కోసం దేశనలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తుంటారు. భక్తుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని దళారీలు మోసాలకు పాల్పడుతున్నాయి. తిరుమలలో దళారీ వ్యవస్థను నియంత్రించేందుకు టీటీడీ కసరత్తు చేస్తుంది. టీటీడీ ఆన్ లైన్ అప్లికేషన్లను ఆధార్ తో అనుసంధానం చేసేందుకు కసరత్తు చేస్తుంది. శ్రీవారి దర్శనం, వసతి, ఆర్జిత సేవలు, శ్రీవారి సేవ, ఇతర సేవలను భక్తులు ఆన్‌లైన్ ద్వారా బుక్ చేసుకునేందుకు టీటీడీ వీలు కల్పిస్తుంది. టీటీడీ వెబ్‌సైట్‌లో దళారీ బెడదను నియంత్రించేందుకు ఆధార్ లింక్ చేసే సాధ్యాసాధ్యాలపై టీటీడీ పరిశీలిస్తుంది. అప్లికేషన్లకు ఆధార్ లింకు చేసే అంశాలపై %ఖ×ణూ×% అధికారులు టీటీడీకి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు.టీటీడీ ఈవో జె.శ్యామలరావు దళారీ వ్యవస్థను నియంత్రించే అంశమై యూఐడీఏఐ అధికారులతో చర్చించారు. దళారుల బెడద తప్పించేందుకు టీటీడీ అప్లికేషన్లను ఆధార్ తో లింక్ చేసే విషయమై దృష్టిసారించారు. ఇందుకు గల సాధ్యాసాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని టీటీడీ ఐటీ విభాగం అధికారులను ఈవో ఆదేశించారు. ఆధార్ ద్వారా భక్తుల గుర్తింపు, పరిశీలన, బయోమెట్రిక్ వెరిఫికేషన్‌తో పాటుగా ఆధార్ డూప్లికేషన్ ఎలా కనిపెట్టాలో %ఖ×ణూ×% అధికారులతో టీటీడీ ఈవో చర్చించారు.తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదాలు మరింత రుచిగా, నాణ్యత పెంచేందుకు చర్యలు తీసుకోవాలని టీటీడీ ఈవో శ్యామలరావు అధికారులను ఆదేశించారు. శనివారం ఈవో కార్యాలయంలో టీటీడీ అధికారులు, డెయిరీ నిపుణులతో ఈవో శ్యామలరావు భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఈవో మాట్లాడుతూ... నాణ్యమైన నెయ్యి కొనుగోలు, కొనుగోలు చేసిన నెయ్యిని ప్రస్తుతం పరీక్షిస్తున్న విధంగా కాకుండా మరింత అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఎలా పరీక్షించాలనే అంశాలపై చర్చించారు. ప్రముఖ డెయిరీ నిపుణులు విజయభాస్కర్ రెడ్డి, సురేంద్రనాథ్ లడ్డు నాణ్యత పెంచేందుకు ఎస్ఎస్ఐ నిబంధనల ప్రకారం నెయ్యి తయారీ, అగ్ మార్క్, ఫుడ్ సేఫ్టీ అథారిటీ, టీటీడీ నిబంధనల ప్రకారం నెయ్యి నాణ్యత ఎలా ఉండాలనేదానిపై ప్రజెంటేషన్ వివరించారు. లడ్డు నాణ్యత మరింత పెంచడానికి అవసరమైన నెయ్యి కోసం సమగ్ర నివేదిక ఇవ్వాలనీ ఈవో ఆదేశించారు.తిరుమల వచ్చే భక్తులకు దుకాణదారులు అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తున్నట్లు వస్తున్న ఫిర్యాదులపై టీటీడీ ఈవో శ్యామలరావు ఇటీవల స్పందించారు. శ్రీవారి దర్శనార్థం విచ్చేసి భక్తులకు టీటీడీ నిర్ణయించిన ధరల కంటే అధిక ధరలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఈవో జె శ్యామల రావు స్పష్టం చేశారు. ఈ మేరకు అధికారులకు కూడా పలు సూచనలు చేశారు. శ్రీనివాసమంగాపురం, శ్రీవారి మెట్టు మార్గంలో దుకాణదారులు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు కొంతమంది భక్తులు ఫిర్యాదు చేశారు. టీటీడీ ఈవో ఆదేశాల మేరకు%ౌ% జేఈఓ (విద్యా, వైద్యం) గౌతమి పర్యవేక్షణలో టీటీడీ ఎస్టేట్ అధికారి గుణ భూషణ్ రెడ్డి శ్రీవారి మెట్టు వద్ద ఉన్న మూడు షాపులను తనిఖీ చేశారు. ఇందులో షాప్ నంబర్-3లో వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. షాప్ నెంబర్ -3 యాజమానికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రూ.25 వేల రూపాయలు జరిమానా విధించడం జరుగుతుందని టీటీడీ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది.

# భర్తకు మూడో పెళ్లి చేసిన భార్యలు

కాకినాడ, జూలై 1, (ప్రజాస్వరం)

భార్యనే మోయడం కష్టం అనుకుంటున్నార ఇప్పటి జనరేషన్‌లో కొందరు కుర్రాఇద్దరు భార్యలు.. కానీ అల్లూరి జిల్లాలో అయితే ఇద్దరు భార్యలతో ఎంచక్కా సంసారం సాగించే ఓ భర్త.. ఇప్పుడు ముచ్చటగా మూడో భార్యను పెళ్లి చేసుకున్నాడు. అది కూడా అఫీషియల్‌గానే.. అందుకు అప్పటికే ఉన్న ఇద్దరు భార్యలు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేశారు. అంతేనా.. వారిద్దరూ పెళ్లి పెద్దల్లా మారి అన్ని తామై చూసుకున్నారు. హ్యాపీగా బంధుమిత్రులను ఆహ్వానించారు. మా భర్తకు మూడో పెళ్లికి అందరూ వచ్చి ఆశీర్వదించాలని శుభలేఖలు కూడా పంచారు. మీ నిండు మనసుతో ఆశీర్వదించి మా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన అంటూ ప్రతి ఒక్కరి గడపకు వెళ్లి%ౌ% పెళ్లి కార్డు ఇచ్చి మరి ఆహ్వానం పలికారు. ఇంతకీ ఇద్దరి భార్యల సమ్మతితో మూడో భార్యను సొంతం చేసుకున్న ఆ లక్కీయస్ట్ ఫెలో ఎవరో తెలుసుకోవాలని మీకు ఉందా.. పదండి డీటేల్స్‌లోకి వెళ్తాం.అది అల్లూరి జిల్లా ఏజెన్సీలోని పెదబయలు మండలం గుల్లెలు పంచాయితీ కించూరు గ్రామం. అక్కడ సాగేని పండన్న.. పార్వతమ్మను తొలుత వివాహం చేసుకున్నాడు. ఆ తర్వాత కొన్నాళ్లకు అప్పలమ్మను కూడా మొదటి భార్య అంగీకారంతో పెళ్లాడాడు. అలా ఇద్దరు భార్యలతో పండన్న సంసార జీవితం సాఫీగానే సాగిపోతుంది. ఏనాడు ఎటువంటి కుటుంబ కలహాలు లేకుం..డా ఆ ఇద్దరు భార్యలు భర్తను చక్కగా చూసుకుంటున్నారు. అయితే.. అప్పటికే ఇద్దరు భార్యలు ఉన్న పండన్న.. లక్ష్మీ అనే మరో యువతిపై మనసు పారేసుకున్నాడు. ఆమెది జి మాడుగుల మండలం కిల్లంకోట పంచాయతీ బందవీధి గ్రామం. లక్ష్మీని ఇష్టపడ్డ విషయం .. తనను ఎంతగా ప్రేమించే ఇద్దరు భార్యలకు చెప్పాడు. దీంతో తన భర్త ఆనందంలో తమ ఆనందం చూసుకునే ఆ ఇద్దరు భార్యలు పండన్నను ప్రోత్సహించారు.దీంతో ఇక పండన్న వెనక్కి తగ్గలేదు. ఎలాగైనా ఆమెను వివాహం చేసుకొని తమ జీవితంలోకి ఆహ్వానించాలని అనుకున్నాడు. అంతే.. ఆ ఇద్దరు భార్యలతో రాయభారం పంపాడు. పెద్దలు కూడా అంగీకరించడంతో.. లక్ష్మీని పండన్నకు ఇచ్చి వివాహం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇక.. ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు.పండన్నకు తల్లిదండ్రులు లేరు.. దీంతో ఇద్దరు భార్యలే అతనికి సర్వస్వం. వాళ్లు కూడా అదే స్థాయిలో పండన్నను ప్రాణానికి మించి చూసుకుంటున్నారు. ఇక పెళ్లి పెద్దలు కూడా వాళ్ళిద్దరే అయ్యారు. శుభలేఖల్లో కూడా.. ఆ ఇద్దరు భార్యలే అందరిని ఆహ్వానిస్తున్నట్టు ముద్రించారు. ఇంటింటికి వెళ్లి శుభలేఖలను పంచారు. బంధుమిత్రులను ఆహ్వానించారు. 'తల్లిదండ్రులు లేని పండన్న ఇద్దరు భార్యలే సర్వస్వం అయ్యి పెళ్లి పెద్దలుగా దగ్గరుండి వివాహం జరిపించారు. శుభలేఖల్లో సైతం వారి పేర్లే వేసి అందరినీ ఆహ్వానిస్తున్నట్లుగా ముద్రించారు. 'మీ రాకను ప్రేమతో ఆహ్వానిస్తూ.. నిండు మనసుతో ఆశీర్వదించి మా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన. ఆహ్వానితులు సాగేని పార్వతమ్మ, సాగేని అప్పలమ్మ' అంటూ ఇంటింటికీ వెళ్లి పెళ్లి పత్రికలు అందించి ఆహ్వానించారు. ఈ నెల 25న ఉదయం 10 గంటలకు కించూరులో వివాహం జరిగింది. పండన్న బంధు మిత్రులు, గ్రామ పెద్దలు అంతా కూడా ఈ వివాహానికి హాజరయ్యారు. ఈ పెళ్లి పత్రిక, పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. నెటిజన్లు లక్కీయెస్ట్ వ్యక్తి అంటూ కామెంట్స్ చేస్తున్నారు.మీ రాకను ప్రేమతో ఆహ్వానిస్తూ.. నిండు మనసుతో ఆశీర్వదించి మా ఆతిథ్యం స్వీకరించ ప్రార్థన.. అంటూ ఆ ఇద్దరు భార్యలు సాగేని పార్వతమ్మ, సాగేని అప్పలమ్మ..' అంటూ శుభలేఖను ముద్రించి ముగించారు.జూన్ 25 ఉదయం 10 గంటలకు కించూరులో వివాహం జరిగింది. నవవధువు లక్ష్మీ తరపు బంధువులు, మూడో పెళ్లి చేసుకుంటున్న పండన్న బంధుమిత్రులు, గ్రామ పెద్దలు కూడా వివాహానికి హాజరయ్యారు. అదే స్థాయిలో విందు కూడా ఏర్పాటు చేశారు. అందరూ కలిసి గ్రాండ్‌గా పండన్న లక్ష్మీల వివాహాన్ని జరిపించారు. సంసారం సుఖసంతోషాలతో సాగిపోవాలని ఆశీర్వదించారు. ఇదండీ ఇద్దరు భార్యల చేతుల మీదుగా ముచ్చటగా మూడో పెళ్లి చేసుకున్ పండన్న వివాహ వేడుక విశేషాలు. నిజంగా ఎంత లక్కీ యెస్ట్ ఫెల్లో గురూ నువ్వు అంటూ కామెంట్స్ పెడుతన్నారు ఈ విషయం తెలిసిన నెటిజన్లు.

## పించన్లు పంపిణీచేసిన మంత్రి నారాయణ, ఎంపి వేమిరెడ్డి

నెల్లూరు, జూలై 1, (ప్రజాస్వరం)

నెల్లూరు నగరంలోని మెడికవర్ హాస్పిటల్ సమీపంలో గల యలమలవారిదిన్నె ప్రాంతంలో వినాయక స్వామి ఆలయంలో పూజల అనంతరం మంత్రి నారాయణ,రు, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లబ్ధిదారుల ఇంటికి వెళ్లి రూ. 7 వేలు పింఛన్ సొమ్మును అందజేసిన ?? పెరిగిన పింఛన్ రూ. 4 వేలు, మూడు నెలల బకాయిలు 3వేలు మొత్తం రూ. 7వేలు అందజేసారు.

## బీహార్ దారిలో ఆంధ్రా నేతలు ..?

విజయవాడ, జూలై 1, (ప్రజాస్వరం)

ప్రత్యేకహోదా అంశానికి ఏపీ రాజకీయాల్లో ప్రత్యేక అధ్యాయం ఉంది. 2014లో ఎన్డీఏ కూటమికి.. తర్వాత 2019లో జగన్ విజయానికి సహకరించింది. 2024కి వచ్చే సరికి ఎవరూ పట్టించుకోలేదు. ఎన్నికల అస్త్రం కాలేదు. జేడీ లక్ష్మీనారాయణ లాంటి వాళ్లు సొంత పార్టీ పెట్టుకుని ప్రత్యేక హోదా నినాదం వినిపించినా ఆ బలం సరిపోలేదు. కాంగ్రెస్ పార్టీ తాము వస్తే మొదటి సంతకం హోదాపై పెడతామన్నా ప్రజలు లైట్ తీసుకున్నారు. కానీ ఎన్నికలు అయిపోయిన తర్వాత ఇప్పుడు ప్రత్యేకహోదా తెరపైకి కు వచ్చింది. కేంద్రంలో టీడీపీ కీలక పాత్ర పోషిస్తోంది. టీడీపీతో పాటు కింగ్ మేకర్‌గా బీహార్‌కు చెందిన జేడీయూ కూడా కీలకంగా ఉంది. ఆ పార్టీ బీహార్‌కు స్పెషల్ స్టేటస్ అడుగుతోంది. కానీ ఏపీలో టీడీపీ సైలెంట్‌గా ఉంటోంది. ఇప్పుడు ఇదే జగన్‌కు అస్త్రం అయ్యే అవకాశం కనిపిస్తోంది. అయితే జగన్ అందుకుంటారా లేదా అన్నదే కీలకం.. బీహార్ సీఎం నితీష్ కుమార్ బీహార్ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలంటూ కేంద్రం ముందు ప్రతిపాదన పెట్టారు. ఈ ప్రతిపాదనకు జేడీయూ పార్టీ ఆమోదం తెలిపింది. నితీష్ కుమార్, ఆయన పార్టీ తమ నిర్ణయంతో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలతో పాటు యావత్ దేశ వ్యాప్తంగా రాజకీయ తుఫాను రేపారు. జేడీయూ డిమాండ్ చేస్తున్న ప్రత్యేక హోదా.. టీడీపీకి ఇబ్బంది కరమే. నిజానికి టీడీపీ ప్రత్యేకహోదా గురించి చెప్పలేదు. హోదా ఇవ్వలేదని కేంద్రం నుంచి బయటకు వచ్చి ఎన్డీఏకి వ్యతిరేకంగా పోటీ చేస్తే ప్రజలు ఆదరించలేదు. ఇటీవలి ఎన్నికల్లో హోదా ఇస్తామని కానీ..తెస్తామని కానీ ఎక్కడా చెప్పలేదు. అయితే నితీష్ కుమార్ కేంద్రంలో తమ పార్టీ మద్దతు అవసరం కాబట్టి ఆయన తరచూ హోదా ప్రస్తావన తెస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో చంద్రబాబు నాయుడు కీలకంగా మారినప్పుడు హోదాతోపాటు అమరావతి నిర్మాణానికి నిధులు వంటి కీలక విషయాలను షరతులుగా పెట్టి ఉంటారని అనుకున్నారు. అయితే బేషరతుగా మద్దతిస్తున్నామని రాష్ట్రానికి ఏం కావాలో అది తెచ్చుకుంటామని టీడీపీ చెబుతోంది. అయితే జగన్ మాత్రం.. ప్రత్యేకహోదా అడగకపోవడం పెద్ద పాపమని..తమ పార్టీ అంతర్గత సమావేశంలో వ్యాక్యానించారు. 2019 ఎన్నికల సమయంలో 25 మంది ఎంపీలను ఇవ్వండి కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని అన్నారు. తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్రానికి మన అవసరం లేదని, వారే స్వయంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలుగుతున్న కారణంగా ప్రత్యేక హోదాను డిమాండ్ చేయలేకున్నానని తన నిస్సహాయతను బహిరంగంగానే చెప్పారు. కానీ రాజ్యసభలో వైసీపీ సపోర్ట్ బీజేపీ చాలా ఇబ్బంది పడేది. అయితే ప్రతీ సారి బీజేపీకి మద్దతు ఇచ్చారు కానీ హోదాను డిమాండ్ చేయలేదు. ప్రత్యేక హోదా అంశం ఉపయోగించుకుంటే వైసీపీ అధినేత వైఎస్ జగన్ చేతిలో వజ్రాయుధంలా మారే అవకాశం ఉంది. ప్రత్యేక హోదా అంశానికి ప్రజల నుంచి భారీ మద్దతు లభిస్తుందా లేదా అన్నది చెప్పడం కష్టం. ఎందుకంటే గతంలో ఈ హోదా పేరుతో అన్ని పార్టీలు ఓట్లు పొందాయి. ఎవరూ ఇవ్వలేదు .. తీసుకురాలేదు. హోదా విషయంలో ప్రజలు ఆసక్తి కోల్పోయారు.అందకే గత ఎన్నికల్లో కాంగ్రెస్ అన్నా..జేడీ లక్ష్మీనారాయణ పోరాటం చేసినా ఎవరూ పట్టించుకోవడం లేదు. పైగా ఐదు వందల కోట్ల రూపాయలతో ప్యాలెస్ కట్టుకున్న జగన్.. రాష్ట్రానికి ప్రత్యేకహోదా అవసరమైని ఉద్యమం చేస్తే క్లాస్త కామెడీ అవుతుంది. అయినా సరే ప్రజల్లోకి వెళ్లేందుకు జగన్ కు ప్రత్యేక ఆయుధం దొరికినట్లే అవుతుంది. జగన్ వెనుక ఉన్న క్నేల లగేజీ కావొచ్చు.. మరో అంశం కావొచ్చు ఎన్డీఏకి వ్యతిరేకంగా వెళ్లడానికి జగన్ సిద్దంగా లేరు. స్పీకర్ ఎన్నికలోనూ ఆయన ఏకపక్షంగా మద్దతు ప్రకటించారు. తర్వాత ఏదైనా అవసరం వచ్చినా ఆయన మద్దతిస్తారు. అలాంటిది ఇప్పుడు హోదా విషయంలో ఎన్డీఏను విలన్ ను చూసి ప్రజల్లోకి వెళ్తారా అన్నది పెద్ద ప్రశ్న.ఆయన బీజేపీని ఇరుకున పెట్టే పనులు ఇప్పడల్లా చేయలేరని..చేస్తే ఆయన రిస్క్ తీసుకున్నట్లేనని అంటున్నారు. అందుకే జగన్మోహన్ రెడ్డి అనివార్యంగా అందివచ్చిన అవకాశాన్ని వదులుకోక తప్పదని అంచనాకు వస్తున్నారు. మరి జగన్ ఈ అంచనాల్ని తలకిందులు చేస్తారా ? హోదా కోసం ఎన్డీఏపై యుద్ధం ప్రకటిస్తారా ?అయితే బీహార్ సీఎం తన రాష్ట్రానికి ప్రత్యేక ఆర్థిక ప్యాకేజీ ప్రకటించుకోవడానికే ఇలా రాజకీయం చేస్తున్నారన్న అభిప్రాయం ఉంది. బీహార్ తో పాటు ఏపీకి కూడా ప్రత్యేక ప్యాకేజీ ప్రకటిస్తారని అంటున్నారు. అయితే ఇది ఏ రూపంలో చేస్తారన్నది మాత్రం క్లారిటీ లేదు. మరోసారి బీజేపీకి ప్రత్యేకహోదా మరకలు అంటించే ప్రయత్నం చేస్తే ఆ పార్టీ అగ్రనేతలు సహించే అవకాశం ఉండదన్న గుసగుసలు మాత్రం వినిపిస్తున్నాయి.

# టీటీడీ ఛైర్మన్ పదవి ఎవరికి




**తిరుమల, జూలై 1, (ప్రజాస్వరం)**

చంద్రబాబు దూకుడు మీద ఉన్నారు. పాలనాపరమైన నిర్ణయాలను శరవేగంగా తీసుకుంటున్నారు. నూతన నియామకాలను చేపడుతున్నారు. ఈ తరుణంలో టీటీడీ ఛైర్మన్ పదవిని భర్తీ చేయాలని భావిస్తున్నారు. రకరకాల పేర్లు తెరపైకి వస్తున్నాయి. తొలుత మెగా బ్రదర్ నాగబాబు పేరు బలంగా వినిపించింది. కానీ ఆయన పెద్దగా ఆసక్తి చూపలేదని టాక్ నడిచింది. అయితే చంద్రబాబు ఫైనలైజ్ చేసే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. చివరికి రేసులో టీవీ5 అధినేత బిఆర్ నాయుడు, టిడిపి సీనియర్ నేత అశోక్ గజపతి రాజు ఉన్నట్లు సమాచారం. ఈ ఇద్దరిలో ఒకరికి ఛైర్మన్ పదవి ఖాయం చేస్తారని తెలుస్తోంది. ఎన్నికల్లో వైసీపీ ఓడిపోవడంతో టీటీడీ ఛైర్మన్ పదవికి భూమన కరుణాకర్ రెడ్డి రాజీనామా చేశారు. దీంతో అధ్యక్ష పదవి భర్తీ చేయాల్సిన అనివార్య పరిస్థితి ఏర్పడింది.తెలుగుదేశం పార్టీకి బలమైన మీడియా సపోర్ట్ గా టీవీ5 ఛానల్ నిలిచింది. అధినేత బిఆర్ నాయుడు కమ్మ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి. ఇప్పటివరకు ఆ సామాజిక వర్గానికి టీటీడీ ఛైర్మన్ పదవి దక్కలేదు. అందుకే ఆ సామాజిక వర్గానికి కేటాయించాలని చంద్రబాబుపై ఒత్తిడి పెరుగుతోంది. అయితే నిన్నటి వరకు రెడ్డి సామాజిక వర్గానికి అధ్యక్ష పదవి ఇచ్చారని వైసీపీ పై ఒక రకమైన ప్రచారం నడిచింది. బి ఆర్ నాయుడుకు టీటీడీ ఛైర్మన్ పదవి అప్పగిస్తే కమ్మ సామాజిక వర్గానికి పదవులంటూ వైసీపీ ప్రచారం ప్రారంభించే అవకాశం ఉంది. అందుకే బిసి నినాదం తెరపైకి వస్తోంది. కానీ ఇటీవలే టీడీపీ రాష్ట్ర అధ్యక్ష పదవిని బీసీ వర్గానికి చెందిన పల్లా శ్రీనివాస్ కు అప్పగించారు. అందుకే టీటీడీ అధ్యక్ష పదవిని కమ్మ సామాజిక వర్గానికి కేటాయిస్తారని సమాచారం.మరోవైపు అశోక్ గజపతిరాజు పేరు కూడా వినిపిస్తోంది.క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ఆయనకు టీటీడీ అధ్యక్ష పదవి ఇవ్వడం సముచితమని, హుందాతనమని, గౌరవించినట్లు అవుతుందని పార్టీ వర్గాల్లో ఒక రకమైన అభిప్రాయం ఉంది. ఎన్నికల్లో ఆయన పోటీ చేయలేదు. ఆయన కుమార్తె అదితి గజపతిరాజు విజయనగరం అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలిచారు. ఇప్పటివరకు టిడిపి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రతిసారి అశోక్ రాష్ట్ర క్యాబినెట్లో చోటు దక్కడం ఆనవాయితీగా వస్తోంది. 2014లో మాత్రం ఆయన ఎంపీగా పోటీ చేయడంతో ఎన్డీఏ ప్రభుత్వంలో పౌరవిమానయాన శాఖ దక్కింది. ఆయనకు కీలక పదవి ఇవ్వనున్న నేపథ్యంలోనే ఆయన కుమార్తెకు క్యాబినెట్లోకి తీసుకోలేదని ప్రచారం జరుగుతోంది. పైగా గత ఐదు సంవత్సరాలుగా వైసీపీ సర్కార్ హయాంలో అశోక్ గజపతిరాజు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రాష్ట్రంలో కీలక దేవస్థానాలకు ధర్మకర్తగా ఉండడంతో.. ఆయనకు టిటిడి అధ్యక్ష పదవి ఇస్తే సముచితమని పార్టీ వర్గాల్లో ఒక రకమైన అభిప్రాయం ఉంది. మరి చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

**తెరపైకి అశోకగజపతి రాజు..**

ఏపీలో టీటీడీ ఛైర్మన్ పదవి మరోసారి తెరపైకి వచ్చింది. సోషల్ మీడియాలో ఆసక్తికర చర్చ నడుస్తోంది. చంద్రబాబుకు అత్యంత సన్నిహితుడు, ఓ సీనియర్ నేతకు ఆ పదవి ఆఫర్ చేసినట్లు సమాచారం. తెలుగుదేశంలో కూడా బలమైన చర్చ నడుస్తోంది. ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మెగా బ్రదర్ నాగబాబు పేరు బలంగా వినిపించింది. ఆయనను టీటీడీ అధ్యక్షుడిగా నియమిస్తారని ప్రచారం జరిగింది. అయితే ఆయన పదవిపై ఆసక్తి చూపలేదని టాక్ నడిచింది. ఈసారి టిడిపి సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతి రాజుకు టీటీడీ అధ్యక్ష పదవి ఇస్తారని ఒక ప్రచారం అయితే ఊపందుకుంది. కానీ ప్రభుత్వం నుంచి మాత్రం ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు.ఏపీలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, మంత్రులు, శాసనసభ్యుల ప్రమాణ స్వీకారం సైతం ముగిసింది. స్పీకర్ ఎంపిక పూర్తి చేసి ఎవరి పనుల్లో వారు నిమగ్నమయ్యారు. మరోవైపు కొత్త ప్రభుత్వం నూతన నియామకాలతో పాటు పాలనపై దృష్టి పెట్టింది. అటు నామినేటెడ్ పోస్టుల విషయంలో సైతం చంద్రబాబు స్పష్టమైన ప్రకటన చేశారు. కష్టపడిన వారికి పదవులు ఇస్తామని.. ఇప్పటికే కసరత్తు చేస్తున్నట్లు కూడా ప్రకటించారు.ఈ నేపథ్యంలోనే టీటీడీ అధ్యక్ష పదవివిషయంలో ఒక క్లారిటీ వచ్చిందని.. సీనియర్ నేత అశోక్ గజపతి రాజుకు ఆ పదవి ఖాయమైందని సోషల్ మీడియాలో ఉధృతంగా ప్రచారం జరుగుతోంది.అశోక్ గజపతిరాజు టిడిపిలో సీనియర్.పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు సైతం పక్క చూపులు చూడలేదు. ఇప్పటివరకు ఆయన ఏడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ప్రతిసారి రాష్ట్ర క్యాబినెట్లో ఆయనకు చోటు దక్కింది. ఒకసారి ఎంపీ అయిన ఆయన కేంద్ర మంత్రిగా కూడా వ్యవహరించారు. 2014 యండి ఏ ప్రభుత్వంలో పౌర విమానయాన శాఖ మంత్రిగా పనిచేశారు. 2019 ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. ఈసారి ప్రత్యక్ష రాజకీయాలనుంచి తప్పుకొని తన కుమార్తె అదితి గజపతిరాజుకు ఛాన్స్ ఇచ్చారు. ఎన్నికల్లో ఆమె భారీ మెజారిటీతో గెలుపొందింది.2024 ఎన్నికల తర్వాత అశోక్ గజపతిరాజు గవర్నర్ గా నియమిస్తారని ప్రచారం జరిగింది. ఎన్డీఏ ప్రభుత్వంలో కీలక భాగస్వామిగా ఉండడంతో.. తెలుగుదేశం పార్టీకి బిజెపి రెండు గవర్నర్ పోస్టులు ఆఫర్ చేసిందని జోరుగా ప్రచారం సాగింది. కానీ అటు తర్వాత ఎలాంటి క్లారిటీ లేదు. ఇప్పుడు టీటీడీ ఛైర్మన్ గా అశోక్ గజపతిరాజు పేరు బలంగా వినిపిస్తోంది. కానీ ప్రభుత్వం నుంచి ఎటువంటి ప్రకటన లేదు. విజయనగరం సంస్థానానికి వారసుడిగా, సింహాచలంతో పాటు రామతీర్థ ఆలయ ట్రస్టీగా అశోక్ గజపతిరాజు ఉన్నారు. మాన్సాస్ ట్రస్ట్ ఛైర్మన్ గా కూడా కొనసాగుతున్నారు. రాజకీయాల్లో హుందాగా ఉంటారని ఆయనకు మంచి పేరు ఉంది. గత ఐదేళ్ల కాలంగా అశోక్ గజపతి రాజును వైసీపీ ప్రభుత్వం టార్గెట్ చేసుకుంది. అందుకే ఈసారి టీటీడీ ఛైర్మన్ గా అవకాశం ఇచ్చి.. ఆయన గౌరవాన్ని పెంచాలని చంద్రబాబు భావిస్తున్నట్లు సమాచారం. మరి అందులో ఎంతవరకు వాస్తవం ఉందో చూడాలి.

## ఇక శాశ్వత నిర్మాణాల అడుగులు

**విజయవాడ, జూలై 1, (ప్రజాస్వరం)**

అమరావతి నిషయంలో ప్రభుత్వం చురుకుగా ముందుకు కదులుతోంది. అమరావతిలో చేపట్టనున్న ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలను నోటిఫై చేస్తూ సీఆర్డీఏ గెజిట్ జారీ చేసింది. మాస్టర్ ప్లాన్ ప్రకారం %ా% అమరావతిలో ప్రభుత్వ కాంప్లెక్స్ భవనాలు నిర్మించనున్నారు. ప్రభుత్వ కాంప్లెక్స్ ప్రాంతమైన 1575 ఎకరాల ప్రాంతాన్ని సిఆర్డిఏ నోటిఫై చేసింది. మాస్టర్ ప్లాన్లో భాగంగా జోనింగ్ నిబంధనల ప్రకారం నోటిఫై చేశారు. రాయపూడి, నేలపాడు, లింగాయపాలెం, శాఖమూరు, కొండమరాజుపాలెం సరిహద్దుల్లో ప్రభుత్వ భవనాల కాంప్లెక్సుల్ని నిర్మిస్తారు. ఇప్పటికి సచివాలయం, హైకోర్టు వంటి వాటిని నిర్మించారు. కానీ అవి ట్రాన్సిట్ భవనాలే. మాస్టర్ ప్లాన్ లో భాగంగా నిర్మించాల్సిన అసెంబ్లీ, సెక్రటేరియట్, హైకోర్టు , రాజ్ భవన్ వంటిని నిర్మాణం చేయాల్సి ఉంది. వాటికి పునాదులు కూడా వేశారు. కానీ ఐదేళ్ల క్రితం ప్రభుత్వం మారడంతో ఆగిపోయాయి. అమరావతిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, అంతర్జాతీయ సంస్థల కార్యాలయాలు మొత్తం 1,60,41,863 చదరపు అడుగుల్లో ఉంటాయని సీఆర్డీఏ గతంలో ప్రకటించింది. శాఖాధిపతుల కార్యాలయాలు, రాజ్‌భవన్, ముఖ్యమంత్రి నివాసం, మంత్రుల నివాసం, హైకోర్టు, శాసనసభ, శాసన మండలి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నివాసం, అఖిల భారత సర్వీసు అధికారుల నివాస క్వార్టర్లు, ప్రభుత్వ ఉద్యోగుల నివాస క్వార్టర్ల నిర్మాణాలకు ఎన్ని చదరపు అడుగులు అవసరమో మాస్టర్ ప్లాన్ లో ప్రకటించారు. సచివాలయాలు, అసెంబ్లీ, హైకోర్టు భవనాలకు ఐకానిక్ డిజైన్ రూపొందించారు. నిజానికి సచివాలయ భవనాల నిర్మాణం కోసం 2018లోనే పునాదులు వేశారు. రాయపూడి-కొండమరాజుపాలెం వద్ద సచివాలయ భవనాల నిర్మాణానికి సంబంధించిన రాఫ్ట్ ఫౌండేషన్‌ను శరవేగంగా పూర్తి చేశారు. ఆంధ్రప్రదేశ్ సచివాలయ సముదాయాన్ని ఐదు టవర్లుగా నిర్మిస్తున్నారు. అందులో నాలుగు టవర్లు వివిధ శాఖాధిపతులకు కేటాయిస్తారు. సీఎం కార్యాలయం ఉండే ప్రధాన నిర్మాణాన్ని 225 మీటర్ల ఎత్తులో 50 అంతస్తుల్లో నిర్మిస్తున్నారు. మొత్తం 69.8లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో ఈ టవర్ల నిర్మాణం ఉంటుంది. 225 మీటర్ల ఎత్తుతో ప్రపం చంలోనే అతి ఎత్తయిన సచివాలయంగా ఖ్యాతి దక్కించుకోనుంది. 40 అడుగుల ఎత్తు..6.9 మిలియ న్ చదరపు అడుగు ల విస్తీర్ణం..రెండు దశల లిఫ్ట్ విధానం ఇక్కడి ప్రత్యేకత. ఇక, 16 వేల మంది ఉద్యోగులు విధులు నిర్వహించేందుకు వీలుగా ఈ నిర్మాణాలు చేపడుతున్నారు. రూఫ్ టాప్ హెలిపాడ్ కూడా ఉంటుంది. అయిదు టవర్ల కాంట్రాక్టును ఎన్‌సిసి, షాపూర్జీ పల్లోంజీ, ఎల్ అండ్ టీ సంస్థలు దక్కించుకున్నాయి. అయితే రాఫ్ట్ ఫౌండేషన్ పనులు పూర్తి కాగానే ప్రభుత్వం మారింది. దాంతో పనులు ఆగిపోయాయి. ఇటీవల కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులు అమరావతిలో చంద్రబాబును కలిసి చర్చించారు. కొత్తగా కాంట్రాక్టులు తీసుకుని పనులు ప్రారంభించే అవకాశం ఉంది. అందుకే తాజాగా స్థలాలను నోటిఫై చేసినట్లుగా తెలుస్తోంది.

## జగన్ నెత్తిన పాలు పోసిన నితీష్

**విజయవాడ, జూలై 1, (ప్రజాస్వరం)**

వైఎస్ జగన్ ఓటమి బాధ నుంచి ఇప్పుడిప్పుడే బయటపడుతున్నారు. ఆయన బెంగళూరులోని తన ఇంట్లో ఉండి రెస్ట్ తీసుకుంటున్నారు. అయితే ఓటమిని పక్కన పెట్టి పార్టీని గాడిలో పెట్టేందుకు సిద్ధమయ్యారు. మామూలుగా అయితే కార్యకర్తలను పరామర్శించడం పేరుతో ఆయన యాత్ర కూడాచేపట్టనున్నట్లు వార్తలు వస్తున్నాయి. తనకు పదకొండు స్థానాలు మాత్రమే వచ్చినా నలభై శాతం ఓట్లు రావడంతో ప్రజలు ఎక్కువ శాతం మంది తన వైపు చూశారని చెప్పుకోవడానికి వీలు కలిగింది. మూడు పార్టీలు కలిస్తే 56 శాతం ఓట్లు వస్తే, ఒంటరిగా పోటీ చేసి నలభై శాతం ఓట్లు తెచ్చుకోవడం ఆషామాషీ కాదని ఇప్పటికే వైసీపీ నేతలు ప్రచారాన్ని సోషల్ మీడియాలో ప్రారంభించారు. అయితే తాజాగా జరుగుతున్న ఘటనలు జగన్ కు అందివచ్చేటట్లే కనిపిస్తున్నాయి. బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ పెట్టిన ఫిట్టింగ్ ఇప్పుడు జగన్ కు లాభం చేకూర్చేలా మారింది. బీహార్ అసెంబ్లీలో ఆ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వాలని నితీష్ కుమార్ తీర్మానం చేశారు. బీహార్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని జేడీయూ తీర్మానం చేసింది. తమ రాష్ట్రానికి ప్రత్యేక హోదా లేదంటే ప్రత్యేక ప్యాకేజీ కేంద్రం ఇచ్చేలా డిమాండ్ చేయాలని జాతీయ కార్యవర్గ సమావేశంలో నిర్ణయించింది. కాగా, జేడీయూ ప్రస్తుతం కేంద్రంలో ఎన్డీయే కూటమిలో కీలక భాగస్వామిగా ఉంది. దీన్ని ఉపయోగించుకొని రాష్ట్ర ప్రయోజనాల కోసం దీర్ఘకాలికంగా ఉన్న డిమాండ్ సాధనకు కృషి చేయాలని భావిస్తోంది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వానికి ఇటు జేడీయూ, అటు టీడీపీ మద్దతు కీలకం. జగన్ చెప్పింది కూడా అదే. 2019 ఎన్నికల్లో గెలిచిన వెంటనే ఢిల్లీకి వెళ్లిన జగన్ తాము శాసించే స్థాయిలో బీజేపీకి సీట్లు వచ్చినప్పుడే ప్రత్యేక హోదా సాధ్యమని చెప్పారు. 2019 లో బీజేపీకి సొంత బలం ఉండటంతో అది సాధ్యం కాదని నాడే కుండబద్దలు కొట్టారు. అయితే ఇప్పుడు శాసించే స్థాయిలో ఉన్న చంద్రబాబు ప్రత్యేక హోదా తీసుకు రావడానికి ఎందుకు ప్రయత్నం చేయరని జగన్ జనంలోకి వెళ్లే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వకపోతే మద్దతు ఉపసంహరించాలని, తాము కూడా మద్దతు ఇవ్వమని చెబుతామని, అప్పుడు ప్రత్యేక హోదా వస్తుందని మెలిక పెట్టే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. అందుకే వీలయినంత త్వరలోనే ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయించుకున్నారని చెబుతున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఇది నిజంగా ఇరకాటంలోకి నెట్టేదే. ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా ఇవ్వాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. హోదా వస్తే పరిశ్రమలు వస్తాయని, ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని అందరూ అంగీకరిస్తారు. చంద్రబాబు కూడా2019 ఎన్నికలకు ముందు ధర్మపోరాటం పేరుతో ఇదే రకమైన డిమాండ్ తో దీక్షలు చేశారు. ఇప్పుడు బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ జగన్ కు ఒక ఊతమిచ్చినట్లయింది. బీహార్ కోరితే మనమెందుకు అడగమంటూ జగన్ జనంలోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని తెలిసింది. ఇందుకోసం రోడ్ మ్యాప్ ను కూడా రూపొందించుకుంటున్నారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. చంద్రబాబు మాత్రం ప్రస్తుతం రాష్ట్రం ఉన్న ఆర్థికపరిస్థితి, చేసిన వాగ్దానాల అమలుతో వాటిని సుసాధ్యంచేయడానికి నిధులు తెచ్చుకోవడం, అమరావతి నిర్మాణం, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంపైనే ఫోకస్ పెట్టారు. మరి ఇవన్నీ వదిలేసి చంద్రబాబు ప్రత్యేక హోదా డిమాండ్ చేస్తారని భావించలేం. దీంతో జనంలోకి వెళ్లడానికి జగన్ కు మంచి పాయింట్ అయితే దొరికింది. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

## ఇక ఆన్ లైన్‌లో నీట్ ఎగ్జామ్

**న్యూఢిల్లీ, జూలై 1, (ప్రజాస్వరం)**

నీట్ పేపర్ లీక్ వ్యవహారంపై దేశవ్యాప్తంగా అలజడి కొనసాగుతున్న వేళ ఎగ్జామ్‌ని రీషెడ్యూల్ చేస్తారన్న వార్త వినిపిస్తోంది. అందుకు సంబంధించి ఇప్పటికే కసరత్తు చేస్తోంది. త్వరలోనే దీనిపై ఓ ప్రకటన చేసే అవకాశముంది. అయితే...%చీజుజు ఖ+ జుఇఖఎం% ని ఈ సారి ఆన్‌లైన్‌లో నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఇలా చేయడం ద్వారా పేపర్ లీక్‌లను అడ్డుకోవచ్చని యోచిస్తోంది. ఈ ప్రతిపాదనను కొంత మంది నిపుణులు కూడా సమర్థించారు. ఇలాంటి కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌ని ఆన్‌లైన్‌లో నిర్వహించడమే మంచిదని సూచించారు. %చీజుజు ఖ+% ఎగ్జామ్స్ నిర్వహించే బాధ్యత నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీదే. అయితే..ఈ సారి పెద్ద ఎత్తున మాల్‌ప్రాక్టీస్‌తో పాటు పేపర్ లీక్ వ్యవహారం తెరపైకి రావడం సంచలనం సృష్టించింది. ఈ తరహా అవకతవకలు భవిష్యత్‌లోనూ జరిగే ప్రమాదముందని చాలా మంది వాదిస్తున్నారు. అందుకే..అసలు నీట్‌ని పూర్తిగా రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్న వాళ్లూ ఉన్నారు. ముఖ్యంగా తమిళనాడు ప్రభుత్వం ఈ వాదనను గట్టిగా వినిపిస్తోంది. ఇప్పటికే ఈ కేసుని %జదీ×% విచారిస్తోంది. ఈ కేసుతో సంబంధం ఉన్న జర్నలిస్ట్‌ని %జదీ×% అధికారులు అరెస్ట్ చేశారు. అటు పార్లమెంట్‌లోనూ నీట్ వ్యవహారం దుమారం రేపుతోంది. 24 లక్షల మంది విద్యార్థుల భవితవ్యం ఏంటని ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్నాయి. పూర్తిగా ఈ ఎగ్జామ్‌ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నాయి. ఎంబీబీఎస్, బీడీఎస్ లాంటి యూజీ కోర్సులు చేసేందుకు లక్షలాది మంది విద్యార్థులు నీట్ ఎగ్జామ్ రాస్తారు. యూనివర్సిటీల్లో సీట్ రావాలంటే ఈ పరీక్ష తప్పనిసరిగా రాయాల్సిందే. 2017 నుంచి ఈ పరీక్షను ఆఫ్‌లైన్‌లోనే నిర్వహిస్తున్నారు. అయితే..ఇప్పుడు పేపర్ లీక్ వ్యవహారంతో ఆన్‌లైన్‌లో జరపాలన్న చర్చ తెరపైకి వచ్చింది. %జూ×= ఖ+జ చీజు% ఎగ్జామ్ ఈ పాటికే జరగాల్సి ఉన్నా నీట్ వివాదం వల్ల వాయిదా పడింది. జులై 25-27 మధ్యలో ఈ పరీక్ష నిర్వహించనున్నారు. ఇక %ఖ+జ- చీజు% పరీక్ష ఆగస్టు 21- సెప్టెంబర్ 8 మధ్య కాలంలో జరగనుంది. ఈ రెండు టెస్ట్‌లనూ ఆన్‌లైన్‌లోనే జరపనున్నారు. ఐఐటీలు, ఇంజనీరింగ్ కాలేజ్‌లలో అడ్మిషన్స్ కోసం నిర్వహించే %జీజుజు మీఖఱఅం, జీజుజు ూAంఝుఅవెం% ఎగ్జామ్స్‌ని ఆన్‌లైన్‌లోనే నిర్వహిస్తోంది ప్రభుత్వం. ఇదే తరహాలో నీట్‌నీ ఏర్పాటు చేయాలని చూస్తోంది.

## అమరావతి నిర్మాణానికి మాస్టర్ ప్లాన్



**విజయవాడ, జూలై 1, (ప్రజాస్వరం)**

చంద్రబాబు కీలక నిర్ణయం దిశగా అడుగులు వేస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. తమ మొదటి ప్రాధాన్యం అమరావతి, పోలవరం అని చెప్పకనే చెప్పారు. సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత పోలవరాన్ని సందర్శించారు. ప్రతి సోమవారం పోలవరం ప్రాజెక్టునిర్మాణం పై రివ్యూ చేయనున్నారు. కేంద్రం నుంచి పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన నిధులు తేవడానికి గట్టి ప్రయత్నాలు చేయనున్నారు. మరోవైపు అమరావతి నిర్మాణం శరవేగంగా జరపాలని స్ట్రాంగ్ గా డిసైడ్ అయ్యారు. నిధుల కొరత లేకుండా చూసుకొని వీలైనంత త్వరగా పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు.అధికారంలోకి వచ్చేందుకు చంద్రబాబు ప్రజలకు చాలా రకాలుగా హామీలు ఇచ్చారు.ఉచిత పథకాలను ప్రకటించారు. సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా కీలక హామీలకు నిధులు భారీగా అవసరం. అదే సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా అభివృద్ధికి సైతం ప్రాధాన్యం ఇవ్వాలి. ఈ తరుణంలో కీలక ప్రాజెక్టులుగా ఉన్న అమరావతి, పోలవరం నిర్మాణం పూర్తి చేయాలి. వీటన్నింటికీ గుంప గుత్తిగా నిధులు కావాలి. కానీ కేంద్రం నుంచి కొన్ని పథకాల కి నిధులు వచ్చే అవసరం ఉంది. ముఖ్యంగా అమరావతి రాజధాని కోసం నిధులు ఆశించిన స్థాయిలో కేంద్రం నుంచి వచ్చే ఛాన్స్ లేదు. దీంతో సొంతంగా నిధుల సమీకరణ కోసం కొత్త ఆలోచనతో ముందుకు వెళు_న్నారు చంద్రబాబు. ప్రైవేట్ సంస్థలు, వ్యక్తుల నుంచి నిధులు సహకరించాలని భావిస్తున్నట్లు సమాచారం.వాస్తవానికి టిడిపి ప్రభుత్వ హయాంలో అమరావతిలో నిర్మాణాల కోసం చేయని ప్రయత్నం అంటూ లేదు. చివరకు బ్యాంకుల నుంచి కూడా భారీగా రుణాలు తీసుకున్నారు. ఇప్పుడు కూడా బ్యాంకుల నుంచి తీసుకుంటామంటే కుదిరే పని కాదు. అందుకే ఇప్పుడు ప్రత్యామ్నాయంగా ప్రైవేటు పెట్టుబడుల అంశం ముందుకు వచ్చింది. నిధుల సమీకరణలో ఎన్నారైలకు పెద్దపీట వేయనున్నట్లు సమాచారం. వారి సహకారం తీసుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా సింగపూర్, అమెరికాతో పాటు ఇతర దేశాలకు చెందిన సంస్థలతో కూడా చర్చలు జరపాలని ప్రభుత్వం భావిస్తోంది. వీటితో పాటు రాజధాని ప్రాంతంలో తమ కార్యాలయాలను ప్రారంభించాలని పలు సాఫ్ట్ వేర్ కంపెనీలను కోరాలని నిర్ణయించింది. ఈ రెండింటి కోసం మంత్రి నారాయణ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. గతంలో అమరావతిలో ఏపిఎన్ఆర్టి భవనానికి రాయపూడి వద్ద స్థలం కేటాయించారు. దాని ద్వారా కూడా ఇప్పుడు నిధులు సేకరణ పై దృష్టి సారించినట్లు తెలుస్తోంది.రాజధాని ప్రాంతంలో ప్రస్తుతం ఉన్న పరిస్థితులపై మరో పది రోజుల్లో సి ఆర్ డి ఏ అధికారులు నివేదిక ఇవ్వనున్నారు. అనంతరం నిధుల కోసం వేట ప్రారంభం కానుంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో అమరావతి రాజధాని ప్రాజెక్టుకు కనీసం 43 వేల కోట్లు అవసరం. వైసిపి ప్రభుత్వం అధికారంలో వచ్చేనాటికి 15 రోజుల కోట్ల విలువైన పనులకు టెండర్లు పిలిచారు. అందులో 9000 కోట్ల రూపాయల విలువైన పనులు ప్రారంభమయ్యాయి కూడా. కొన్ని పూర్తయ్యాయి%ా% మరికొన్ని మధ్యలో నిలిచిపోయాయి. ఇప్పుడు అమరావతిలో అసంపూర్తిగా ఉన్న ప్రాజెక్టులు పూర్తి చేయాలన్నా.. కొత్త పనులు ప్రారంభించాలన్నా.. కనీసం పదివేల కోట్ల అవసరం ఉంటుందని భావిస్తున్నారు. అందుకే వీలైనంత త్వరగా నిధుల సమీకరణ చేయాలని చూస్తున్నారు. మరి అది ఎంతవరకు వర్కవుట్ అవుతుందో చూడాలి.

## ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు ఆదేశం**



**వికారాబాద్, జులై 01 (ప్రజాస్వరం) :**

ప్రజావాణికి వచ్చిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి సారించి సత్వరమే పరిష్కరించాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు 178 మంది దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో 178 అర్జీలకు గాను ధరణి, రెవిన్యూ శాఖ కు సంబంధించినవి రాగా, పెన్షన్ , భూ సర్వే , శిశు సంక్షేమ శాఖ, ఇతర శాఖలకు సంబంధించినవి వచ్చాయని, వాటిని సంబంధిత అధికారులకు పంపి సమస్య పరిష్కారమయ్యేలా చూస్తామని పిర్యాదు దారులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ , ఆర్ డి ఓ వాసు చంద్ర, జడ్ పి సి ఇ ఓ సుదీర్ కుమార్ సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పేదలను వైద్య పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటుంది

**సీఎంఆర్ఎఫ్ ద్వారా ఆదుకుంటుంది**

**పలువురు బాధిత కుటుంబ సభ్యులకు ఎల్ఓసిలు అందించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్**



**వికారాబాద్, జులై 01 (ప్రజాస్వరం) :**

తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం ప్రసాద్ కుమార్ అనారోగ్యంతో వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్) ద్వారా మంజూరైన ఎల్ఓసి లను ఆదివారం బాధితుల కుటుంబ సభ్యులకు అందించారు. అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వికారాబాద్ జిల్లా మోమిన్ పేట్ మండలం టేకులపల్లి గ్రామానికి చెందిన బీ . పద్మకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుటుంబ సభ్యులకు 2,10,000/- రూపాయల విలువ గల ఎల్ఓసిని అందించారు. అలాగే అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బంట్వారం మండల కేంద్రానికి చెందిన కే .బాబురావుకు చికిత్స నిమిత్తం ( సీఎంఆర్ఎఫ్ ) ముఖ్యమంత్రి సహాయ నిధి క్రింద వారి కుటుంబ సభ్యులకు 2,10,000/- రూపాయల విలువ గల ఎల్ఓసిని అందించారు. అలాగే అనారోగ్యంతో నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ధారూర్ మండలం నాగారం గ్రామానికి చెందిన బీ .మంజులకు చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధిలి క్రింద వారి కుటుంబ సభ్యులకు రూ. 2,50,000/- విలువ గల ఎల్ ఓ సి ని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బాధితుల కుటుంబ సభ్యులకు అందించారు. ఈ సందర్భంగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పేదల ఆరోగ్యాన్ని పరిరక్షించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న పేద కుటుంబాలను వైద్య పరంగా ప్రభుత్వం ఆదుకుంటుందని తెలిపారు.

## తాండూరులో నిర్వహించిన ప్రజావాణిలో 13 దరఖాస్తులు

**తాండూర్, జులై 01(ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా తాండూరు ఆర్డీవో కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 13 అర్జీలు వచ్చినట్లు ఆర్డీవో శ్రీనివాస తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం మొదటి సారిగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజా వాణిలో వచ్చిన అభివృద్ధి శాఖల దరఖాస్తులను సమగ్రంగా పరిశీలించి సత్వరమే పరిష్కరించేందుకు ఆయా శాఖలకు ఆదేశాలు జారీ చేస్తామని తెలిపారు.

## పివిఎన్నార్ ఎక్స్ ప్రెస్ వేలో కారు బోల్తా.. ఒకరు మృతి

**రంగారెడ్డి :** రాజేంద్రనగర్ పివిఎన్నార్ ఎక్స్ప్రెస్ వే కారు రేసింగ్ లో విషాదం మిగిలింది. రూయ్ రూయ్ అంటూ దూసుకొని వచ్చిన కారు పల్టీలు కొట్టింది. ధార్ కార్ పిల్లర్ నెంబర్ 296 వద్ద ఢీ వైడర్ ను ఢీ కొట్టి పల్టీలు కొట్టింది. ఐదు, ఆరు పల్టీలు కొట్టి రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.ఘటనలో కారు లో ప్రయాణిస్తున్న గణేష్ అనే యువకుడు మృతి చెందాడు. ప్రమాదంలో భారీ గా ట్రాఫిక్ జామ్ అయింది. ట్రాఫిక్ పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకున్నారు. పోలీసులు మృతదేహాన్ని ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. మితిమీరిన వేగమా? మద్యం మత్తులో కారు డ్రైవ్ చేసారా? అనే కోణం లో దర్యాప్తు చేస్తున్నారు..

# కల్తీ మద్యంపై ఉక్కుపాదం

చెన్నై, జూలై 1, (ప్రజాస్వరం)



తమిళనాడు రాష్ట్రంలో ఇటీవల కల్తీ మద్యం సేవించి 60 మందికిపైగా మృతిచెందారు. ఇలాంటి సంఘటనలు ఇదే మొదటిసారి కాదు. పలు రాష్ట్రాల్లో కల్తీ మద్యం కాటుకు అనేక మంది మృత్యువాతపడ్డారు. అయితే తాజాగా తమిళనాడులోని కళ్లకురిచ్చిలో కల్తీ మద్యం మరణాల నుంచి అనేక ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అసలు మద్యం కల్తీ ఎలా చేస్తారు. ఎవరు చేస్తారు.. ఆల్కహాల్లో మిథనాల్ ఎంత ప్రమాదకరం.. పారిశ్రామిక అవసరాలకు మాత్రమే వినియోగించే ఈ ప్రాణాంతక మిథనాల్ అక్రమ మద్యం తయారీదారుల చేతికి ఎలా వస్తోంది.. కల్తీ మద్యంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. అయినా కల్తీ మద్యం అప్పుడప్పుడు కాటు వేస్తూనే ఉంది. తమిళనాడుతోపాటు గుజరాత్, బిహార్ రాష్ట్రాల్లో కల్తీ మద్యం కాటుకు బలయ్యేవారు ఎక్కువ.కల్తీ మద్యానికి, మత్తు కలిగించే మద్యానికి తేడా ఉంది. ప్రభుత్వ ప్రమాణాల మేరకు కాకుండా ఇష్టానుసారం మద్యం తయారు చేసి వినియోగిస్తే అది కల్తీ అవుతుంది. మత్తు కోసం మిథనాల్ కలిపితే విషపూరిత ఆల్కహాల్గా మారుతుంది. ఆల్కహాల్లో ఇథనాల్గా పిలిచే ఇథైల్ ఆల్కహాల్ ఉంటుంది. మిథైల్ ఆల్కహాల్ను మిథనాల్ అని కూడా పిలుస్తారు. ఇది ప్రాణాంతకమైన విషపదార్థం. దీనిని పరిశ్రమల్లో కొన్ని రసాయనాల తయారీ కోసం వాడతారు. పరిశ్రమలకు సరఫరా చేసే మిథనాల్లో హాల్కహాల్ శాతం 90 నుంచి 100 వరకు ఉంటుంది. ఈ మిథనాల్ను డైల్యూట్ చేయకుండా నేరుగా తాగితే నిమిషాల వ్యవధిలోనే మనిషి చనిపోతాడు. ఈ మిథనాల్ పొట్టలో ప్రవేశించగానే పేగుల్లో మంట మొదలవుతుంది. తర్వాత నురగతో వాంతులు అవుతాయి. ఆ వాంతి ఊపిరితిత్తుల్లోకి వెళ్లి ఒక్కసారిగా ఊపిరాడకుండా చేస్తుంది. ఈ క్రమంలో మిథనాల్లోని విషపదార్థం నాడీ వ్యవస్థకు చేరి మెదడుకు వ్యాపిస్తుంది. దీంతో మెదడు కణాలు చనిపోతాయి. ఫలితంగా అపస్మారక స్థితికి చేరుకుని చనిపోతారు.ప్రాణాంతకమైన ఈ మిథనాల్ ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి వెళ్లకుండా కఠిన నిబంధనలు ఉన్నాయి. కేవలం పారిశ్రామిక అవసరాలకు మాత్రమే వినియోగించే మిథనాల్ కొనుగోలు నుంచి వినియోగం వరకూ ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు అనేక వ్యవస్థలు కూడా ఉన్నాయి. మిథనాల్ వినియోగానికి ఫ్యాక్టరీలు కూడా నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అయినా మిథనాల్ అక్రమ మద్యం తయారీదారుల చేతికి చేరుతోంది. ఫ్యాక్టరీల యజమానులతో మాట్లాడుకుని మిథనాల్ను కల్తీ మద్యం తయారీ కోసం తీసుకెళ్తున్నారు. ఫ్యాక్టరీల యజమానులు కూడా మిథనాల్ను విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. దీంతో కల్తీ మద్యం వ్యాపారులు కల్తీ మద్యం తయారు చేసి పేదలు, కూలీలతో తాగిస్తున్నారు.మిథనాల్ విక్రయానికి ఆంక్షలు ఉన్నాయి. మిథనాల్ కొనుగోలు చేసేందుకు లైసెన్స్ ఉండాలి. కొనుగోలు చేసిన మిథనాల్ను ఎలా ఉపయోగించారు? ఎంత వినియోగించారు? ఇంకా ఎంత స్టాక్ ఉంది? వంటి వివరాలతో ఫ్యాక్టరీలు రికార్డులను నిర్వహించాలి. ఇన్ని ఆంక్షలు, నిబంధనలు ఉన్నా ఫ్యాక్టరీల యజమానులు డబ్బుల కోసం మిథనాల్ను అక్రమార్కులకు విక్రయిస్తున్నారు. దీని ఫలితంగానే కల్తీ మద్యం తయారవుతోంది. పేదల ప్రాణాలు తీస్తోంది.

# మరో ఏడాది స్మార్ట్ మిషన్ గడువు

**కరీంనగర్, జూలై 1, (ప్రజాస్వరం)**



స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి వరకు పొడిగించేందుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి మేరకు కేంద్రం సానుకూలంగా స్పందించింది. దిల్లీ పర్యటనలో భాగంగా ఈ నెల 24న సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర గృహ నిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి మనోహల్లాల్ ఖట్టర్ ను కలిసి స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితిని వచ్చే ఏడాది జూన్ వరకు పొడిగించాలని విజ్ఞప్తి చేశారు. ముందుగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన గడువు ప్రకారం స్మార్ట్ సిటీ మిషన్ కాల పరిమితి ఈ నెలాఖరుతో ముగియనుంది. రాష్ట్రంలో వరంగల్, కరీంనగర్ నగరాల్లో స్మార్ట్ మిషన్ పనులు చేపట్టారు. వరంగల్ లో ఇప్పటి వరకు 45 పనులు పూర్తయ్యాయి. రూ.518 కోట్ల వ్యయంతో చేపట్టిన మరో 66 పనులు కొనసాగుతున్నాయి. కరీంనగర్ లో 25 పనులు పూర్తయ్యాయి. రూ. 287 కోట్లతో చేపట్టిన 22 పనులు కొనసాగుతున్నాయి. ఇదే విషయాన్ని ముఖ్యమంత్రి కేంద్రానికి తెలియజేశారు.స్మార్ట్ సిటీలో చేపట్టిన పనులు పూర్తి కానందున, ప్రజా ప్రయోజనార్థం ఈ పనులు పూర్తయ్యే వరకు మిషన్ గడువు పొడిగించాలని కేంద్ర ప్రభుత్వాన్ని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. దీనిపై స్పందించిన కేంద్రం స్మార్ట్ సిటీ మిషన్ ను 2025 మార్చి 31 వరకు పొడిగిస్తూ శనివారం రాష్ట్రాలకు లేఖ రాసింది. ఇప్పటికే నిధులు కేటాయించి ఆమోదించిన పనులను కొనసాగించాలని, కొత్త పనుల మంజూరు ఉండవని ఈ లేఖలో స్పష్టం చేసింది. జరుగుతున్న పనులకు సంబంధించిన నిధులను ఈ ఏడాది సెప్టెంబర్ వరకు ఫస్ట్ కమ్ ఫస్ట్ పద్ధతిన విడుదల చేస్తుంది. అందుకే వీలైనంత త్వరగా ఈ పనులను పూర్తి చేయాలని సూచించింది.హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో ఇతర నగరాలైన వరంగల్, కరీంనగర్ సమస్యలపైనా ఇటీవల దిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రి ఖట్టర్తో చర్చించారు. స్మార్ట్ సిటీ మిషన్ కింద వరంగల్, కరీంనగర్ పట్టణాల్లో చేపట్టిన పనులు పూర్తికాలేదని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఆ పనులు పూర్తయ్యే వరకు స్మార్ట్ సిటీ మిషన్ కాలపరిమితిని మరో ఏడాది పాటు పొడిగించాలని కేంద్ర మంత్రికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు కేంద్రం స్మార్ట్ సిటీ పనుల గడువును పెంచింది.స్మార్ట్ సిటీ అనే పదం 2009 ఆర్థిక సంక్షోభం తర్వాత నుంచి విస్తృతంగా ప్రచారంలోకి వచ్చింది. పట్టణాలను స్మార్ట్ సిటీలను మార్చేందుకు విమానాశ్రయాలు, హైవేలు ఇతర కమ్యూనికేషన్ల నెట్వర్క్ తో మౌలిక సదుపాయాలు కల్పించాలని నిర్ణయించారు. తొలి ఎన్డీఏ ప్రభుత్వంలో జవహర్లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యూవల్ మిషన్ ద్వారా ప్రపంచ మార్పులకు అనుగుణంగా స్మార్ట్ సిటీలను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. జూన్ 2015లో స్మార్ట్ సిటీ మిషన్ ప్రకటించింది. ఈ మిషన్ కింద ఐదేళ్లలో వంద నగరాలను స్మార్ట్ సిటీలుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది.

## డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం

**ఆరోగ్యాన్ని కాపాడుకుందాం పురపాలక చైర్మన్ ముకుంద అశోక్ కుమార్**




**వికారాబాద్, జూలై 1 (ప్రజాస్వరం) :**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య, పురపాలక శాఖ ఆధ్వర్యంలో జాతీయ డెంగ్యూ దినోత్సవ సందర్భంగా పరిగి పురపాలక సంఘ పరిధిలో గల ఒకటో వార్డులో డెంగ్యూ వ్యాధిపై పురపాలక చైర్మన్ అశోక్ కుమార్, కమిషనర్ వెంకటయ్య, కౌన్సిలర్ వాసియ తబ్బుసుమ్ మౌలానా తదితరులు సోమవారం చేపట్టిన కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంలో భాగంగా దోమలు పుట్టకుండా, కుట్టకుండా చూసుకుందాం డెంగ్యూని తరిమికొడదాం.. డెంగ్యూ వ్యాధిని నిర్మూలిద్దాం పరిగి పట్టణాన్ని పరిశుభ్రంగా కాపాడుకుందాం... దోమలు, కీటకాలను యాంటీ లావ్వ , మరియు బ్లీచింగ్ పౌడర్ ద్వారా పురాతన పరికరాలలో నీటి నిల్వ ఉండే ప్రదేశాలలో స్ప్రే ద్వారా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది పురపాలక అధికారులు ఆయా కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలు పెళ్లిళ్లతో ఆర్థికంగా చితికి పోకుండా ప్రభుత్వం ఆదుకుంటుంది

**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**192 మంది లబ్దిదారులకు రూ.కోటి 96 లక్షల విలువైన కళ్యాణ లక్ష్మీ షాధీముబారక్ చెక్కుల పంపిణీ**



**తాండూరు, జూలై 1 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా తాండూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సోమవారం తాండూర్ మండలం, తాండూర్ మున్సిపల్ కు సంబంధించిన 192 మంది లబ్దిదారులకు కోటి 96 లక్షల 22 వేల 736 రూపాయల (1,96,22,736) కళ్యాణ లక్ష్మీ షాధీముబారక్ చెక్కులను తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద కుటుంబాలు పెళ్లిళ్లతో ఆర్థిక ఇబ్బందులకు గురవకుండా ప్రభుత్వం కల్యాణ లక్ష్మి,షాది ముబారక్ పథకాల ద్వారా ఆదుకుంటుందని తెలిపారు. ప్రజాప్రతినిధులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ప్రజాక్షేత్రంలో ప్రజా ప్రతినిధులు అందరూ ముందుండి






**గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లాలి**
**తాండూరు మండల్ సర్వసభ్య సమావేశంలో**
**పాల్గొన్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

**తాండూరు, జులై 01 (ప్రజాస్వరం) :**

వికారాబాద్ జిల్లా తాండూర్ మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపీపీ సంగెం అనిత రవి గౌడ్ అధ్యక్షతన సోమవారం తాండూరు ఎంపీడీఓ కార్యాలయం లో నిర్వహించారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన ఐదు సంవత్సరాలలో ఎంపీపీ లకు, ఎంపీటీసీలకు, కో ఆప్షన్ సభ్యులకు వారికి కావలసిన నిధులను సమకూర్చడం జరిగిందన్నారు. అలాగే ఇప్పుడు రాబోయే ఎన్నికల్లో ఎంపీపీలుగా, జడ్పిటిసిలుగా, ఎంపీటీసీలుగా, సర్పంచులుగా అందరూ గెలవాలని ప్రజాక్షేత్రంలో మీరందరూ ముందుండాలని మీ మీ గ్రామాలను అభివృద్ధి పథంలో నడపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాండూర్ శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి , ఎంపీడీవో , ఎమ్మార్వో , అధికారులు, ఎంపీపీ సంగెం అనిత రవి గౌడ్ , పిఏసిఎస్ చైర్మన్ రవి గౌడ్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, సంగెం మాజీ సర్పంచ్ మేఘనాథ్ గౌడ్ , మండల పరిధిలో ఉన్న గ్రామాల ఎంపీటీసీలు కోఆప్షన్ సభ్యులు, మరియు తదితరులు పాల్గొన్నారు.

**సభ్యులకు సన్మానం..**

తాండూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి త్వరలో పదవీ కాలం ముగియనుండడంతో ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులను సన్మానించి, మెమంటోలను అందించారు.

## ఎంపీటీసీల ఆత్మీయ వీడ్కోలు సమావేశం



**రామాయంపేట, జులై 1 (ప్రజాస్వరం) :**

ఎంపీటీసీ ల పదవీకాలం ఈ నెల 4 న ముగియనుండడం తో సోమవారం నార్సింగ్ మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఇంచార్జ్ ఎంపిడిఓ చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ఎంపీటీసీ లకు ఘనంగా ఆత్మీయ వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిందం సబితా రవీందర్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, ఎంపీటీసీలు ఆకుల సుజాత మల్లేష్ గౌడ్, సత్యనారాయణ, సంతోషా గౌండాస్వామి, కో ఆప్షన్ సభ్యుడు ఎండి ఇల్యాస్ పాషా లకు ఎంపిడిఓ చిన్నా రెడ్డి, గతంలో నార్సింగి ఎంపిడిఓ గా విధులు నిర్వహించిన ప్రస్తుత పుల్కల్ ఎంపిడిఓ ఆనంద మేరీ, మండల గ్రామాల తాజా మాజీ సర్పంచులు, పలు శాఖల అధికారులు , పంచాయితీ కార్యదర్శులు పూల మాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పల్కల్ ఎంపిడిఓ ఆనంద మేరీ మాట్లాడుతూ తన 25 సం పదవీకాలం లో ఇంత మంచి కార్యవర్గాన్ని చూడలేదన్నారు. ఐదు ఎంపీటీసీ లకు నలుగురు మహిళలే ఉన్నారని, ఇది మహిళా సాధికారతకు నిదర్శనమని అన్నారు. వారు తమ పదవులకు తగిన న్యాయం చేశారని కొనియాడారు. వైస్ ఎంపీపీ సుజాత శంకర్ మాట్లాడుతూ గతంలో ఎంపీటీసీ లకు ప్రజలలో గుర్తింపు ఉండేది కాదని, ఎంపీటీసీ లకు మండలంలో గుర్తింపు తెచ్చిన తొలి కార్యవర్గం తమదేనని అన్నారు. తమకు అన్ని వర్గాల నాయకులు, ప్రజలు, అధికారులు సహకారాలు అందాయని అన్నారు. ఎంపీపీ సబితా రవీందర్ మాట్లాడుతూ రాజకీయాలలో అడుగు పెట్టిన తొలినాళ్లలోనే తనను గుర్తించి దుబ్బాక దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి బీఆర్ఎస్ పార్టీ బీ ఫారం ఇచ్చి గెలిపించి ఎంపీపీ చేశారని కృతజ్ఞతలు చెప్తూ గుర్తు చేసుకున్నారు. తన పదవి కాలం మొత్తంలో తన భర్త ఎంతో సహకరించారని, కుటుంబ భాధ్యత తన పై వేసుకుని, ఎంపీపీ గా ఎన్నుకున్న ప్రజలకు న్యాయం చేయాలన్నారని అన్నారు. కొత్తగా ఏర్పడిన మండలం, చిన్న మండలమైనా సాధ్యమైనంత నిధులను తెచ్చి మండలాన్ని అభివృద్ధి పథం లోకి నడిపించామని,అందుకు నాయకులు, ఎంపీటీసీలు, ఎంపిడిఓ లు పూర్తి సహకారం అందించారని, సాధించల్సినవి చాలా ఉన్నాయని, భవిష్యత్తు లో మళ్ళీ గెలిచి పూర్తి చేస్తానని అన్నారు. తన పదవీకాలం లో ప్రజల ప్రేమానురాగాలను గెలిచుకున్నామని, అందుకు సంతోషంగా ఉన్నా పదవి కాలం ముగియనుండడం బాధ కలిగిస్తోందని అన్నారు. తనకు, తన కార్యవర్గానికి సహకారం అందించిన నాయకులకు, అధికారులకు, మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్సింగి ఎంపిడిఓ చిన్నా రెడ్డి, పూల్కల్ ఎంపిడిఓ ఆనంద మేరీ, ఎంపీపీ సబితా రవీందర్, వైస్ ఎంపీపీ సుజాత శంకర్, మండల వైద్య అధికారి డాక్టర్ వై రవి కుమార్, ఎంపీఓ నరేష్, ఏపీఓ రాజేశ్వర్ గౌడ్, టెక్నికల్ అసిస్టెంట్ స్వామి, వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు వెంకటేష్ బాలు నాగరాజు స్వాతి, తాజా మాజీ సర్పంచులు చత్రియా నాయక్, అనందాస్ మహేశ్వరి నరేష్, సుజాత శ్రీనివాస్, షేక్ షరీఫ్, మాజీ వైస్ ఎంపీపీ ఆకుల మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ వేతనాలు విడుదల చేయాలి

**మెదక్, జులై 01 (ప్రజాస్వరం) :**

తెలంగాణ రాష్ట్రంలో 121 ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పని చేస్తున్న 446 డిగ్రీ కాంట్రాక్ట్ లెక్చరర్ల మూడు నెలల వేతనాలు విడుదల చేయలేదని టిజిడిసిఎల్ఏ రాష్ట్ర అధ్యక్షుడు వినోద్ కుమార్ అన్నారు. రాష్ట్రంలో పనిచేస్తున్న 446 డిగ్రీ కాంట్రాక్టు లెక్చరర్ ఏప్రిల్ నుండి జూన్ వరకు మూడు నెలల వేతనాలు లేక కుటుంబ పోషణ భారంగా మారుతుందని అన్నారు. అప్పులు చేసి కుటుంబన్ని పోషించిన మరుసటి నెల అప్పులు కూడా ఎవరూ ఇవ్వలేదని స్థితి కి వచ్చారని అన్నారు. తమ ఆర్థిక ఇబ్బందులను గుర్తించి వెంటనే కమిషనర్ స్పందించి పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని టిజిడిసిఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు వినోద్ కుమార్ పేర్కొన్నారు. ఇదే క్రమంలో ఇదే శాఖ లో డిగ్రీ కళాశాల్లో పని చేస్తున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల 3 నెలల వేతనాలు ఇప్పటికే విడుదల కావడం గమనర్హమని అన్నారు.

## కాశీ శివాలయం రెండవ వార్షికోత్సవం చివరి రోజు

**ఘనంగా శివ పార్వతుల కళ్యాణ మహోత్సవం**




**మెదక్, జులై 01 (ప్రజా స్వరం) :**

మెదక్ పట్టణంలోని పెద్ద బజారులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కాశీ శివాలయంలో సోమవారం ఆలయ అధ్యక్షులు సోమకృష్ణ ,సంఘు కృష్ణ ఆధ్వర్యంలో ఆలయ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలలో భాగంగా శివపార్వతుల కళ్యాణం నిర్వహించారు. ఈ కళ్యాణంకు పట్టణంలోని ప్రజలు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఉదయం నుండే స్వామి వారికి ఆలయ అర్చకులు లింగం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆనందం,ఆంజనేయులు , శ్రీకాంత్, అనంత్ బాబు, వేంకటేశం, నాగరాజు, సంతోష్ తో పాటు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు పట్టణంలో వరద కష్టాల నివారణకు చర్యలు

**రూ.16 కోట్ల వ్యయంతో చిలుక వాగు నాలాకు ఆధునికరణ పనులు**
**తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**
**వర్షాకాలం ఇబ్బందులపై ఎమ్మెల్యే సమీక్ష**



**తాండూరు, జులై 01(ప్రజా స్వరం) :**

వరద నీటి కష్టాలు ప్రజలను ఇబ్బందులు పెట్టకుండా యాక్షన్ ప్లాన్ చేపట్టాలని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి అధికారులు, ప్రజా ప్రతినిధులను ఆదేశించారు. సూచించారు. సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి రెవెన్యూ, పంచాయతీరాజ్ ఆర్ అండ్ బి శాఖల అధికారులతో సమావేశమై వాళ్ళ కాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలను గురించి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి విలేకరుల తో మాట్లాడారు. తాండూరులో 40 ఏళ్ల క్రిందట ఏర్పాటు చేసిన డ్రైనేజీ వ్యవస్థతో వరద కష్టాలు ఎదురవుతున్నాయని తెలిపారు. నాలాలు కబ్జాలు కావడం వల్ల కూడా ఈ వరద కష్టాలు ఏర్పడుతున్నాయని అన్నారు. తాండూరులో వరధ నీటి కష్టాలు రాకుండా ముకుతాడు వేసే చర్యలు చేపడుతున్నామన్నారు. నాలాలపై ఏర్పాటు చేసిన కబ్జాలను తొలగించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. నాలా కబ్జాలను ప్రక్షాళన చేసేందుకు ప్రజా ప్రతినిధులు. ప్రజలు సహకరించాలన్నారు. తాండూరులోని పాలిషింగ్ యూనిట్ల లో నుంచి వచ్చే నాపరాల్ల వ్యర్థాల వల్ల డ్రైనేజీల్లో నీటి ప్రవాహనికి ఇబ్బందులు ఏర్పడుతున్నట్లు వివరించారు. నాపరాళ్ల వ్యర్థాలు నాలాల్లో పారవేయకుండా చర్యలు తీసుకోవాలని పాలిషింగ్ యూనిట్ యజమానులకు సూచించారు. పాండు పట్టణంలోని రాజు గృహకల్ప నుంచి పాత తాండూర్ మీదుగా కాగ్న నది వరకు ఉన్న చిలుక వాగు మోడరైజేషన్ కోసం రూ. 16 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు. చిలుక వాగు ఆధునికరణ పనులు చేపడితే పట్టణంలో వరధ కష్టాలు ఉండవని తెలిపారు. ఈ చిలుక వాగు ఆధునికరణ పనులను వేగంగా చేపట్టి.. వరధ ముంపు సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందులో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గ రాదని ప్రజాప్రతినిధులు, అధికారులకు సూచించారు. ప్రజల విశ్వాసానికి అనుగుణంగా పనిచేస్తామని అన్నారు. భవిష్యత్తులో అండర్ డ్రైనేజీ వ్యవస్థ తీసుకవచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందన్నారు. మరోవైపు తాండూరు పట్టణం విలియమూన్ చౌరస్తా నుంచి హైదరాబాద్ రోడ్డు మార్గంలో ఉన్న విద్యుత్ దీపాల నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఆర్అండ్ బీ శాఖ పర్యవేక్షణలో సంబంధిత కాంట్రాక్టర్ ద్వారా నిర్వహణ చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమళ్ తో కలిసి మున్సిపల్ కమీషనర్ విక్రమ్ సింహారెడ్డి, తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డి, కౌన్సిలర్లు ప్రభాకర్ గౌడ్, పట్లోళ్ల నీరజాబాల్ రెడ్డి, విజయాదేవి, సాహు శ్రీలత, రాము, మాజీ డీపీసీ సభ్యులు పట్లోళ్ల నర్సింలు, నాయకులు సాయిపూర్ బాల్ రెడ్డి, మున్సిపల్, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కరంపేటలో.. యువకుడి ఆత్మహత్య

కరీంనగర్ : శంకరపట్నం మండలంలోని కరీంపేటకి చెందిన గుర్రం సాయిరాం అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. కరీంనగర్లో షాపులో పనిచేస్తూ జీవించేవాడని. అర్ధరాత్రి ఇంటి పక్కన ఉన్న రేకుల షెడ్లో క్రిమిసంహారక మందు తాగి పడివుండగా, ఉదయం తల్లితండ్రులు చూసేసరికి ఇంటికి ఎదురుగా సాయిరాం విగత జీవిగా పడిఉన్నాడని తెలిపారు. సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేస్తున్నారు. ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు



**నూతన చట్టాల అమలు, అవగాహన నిమిత్తం వికారాబాద్ జిల్లాలో**
**14 బృందాలతో 600ల మందికి శిక్షణ**
**జిల్లాలో ఈనెల 10వ తేది వరకు అవగాహనా కార్యక్రమాలు**
**తాండూర్‌లో ట్రాఫిక్ పోలీస్టేషన్ స్థలం ఏర్పాటుకు చర్యలు**
**వికారాబాద్ జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి**
**తాండూరు పోలీస్టేషన్ తనిఖీ**

**వికారాబాద్, జులై 01(ప్రజాస్వరం) :**

కేంద్ర ప్రభుత్వం కొత్తగా అమల్లోకి తీసుకవచ్చిన చట్టాలను అమలు చేసేందుకు వికారాబాద్ జిల్లాలోని ప్రజలకు అవగాహన కల్పించేలా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వికారాబాద్ జిల్లాఎస్పీ కె.నారాయణ రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు పట్టణంలోని పట్టణ పోలీస్టేషన్ను జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి తాండూరులో విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నూతన చట్టాలను అమల్లోకి తీసుకు వచ్చిందని అమలు చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకవచ్చిన కొత్త చట్టాలు భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత-2023, భారతీయ సాక్ష్య అధినియమ్-2023పై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈనెల 10వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్టేషన్ లలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఇందుకోసమే జిల్లాలో 14 బృందాలలో 600ల మందికి శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. డీఎస్పీలు, సీఐలు, ఎస్ఐలు కూడా ప్రజలకు కొత్త చట్టాలపై అవగాహన కల్పిస్తారని అన్నారు. తాండూరు సబ్ డివిజన్ పరిధిలో పోలీసుల ఖాళీల ను భర్తీ చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ చట్టాలతో గాయాలు ఉన్న కేసుల్లో సత్వర చర్యలు ఉంటాయని. రూల్స్ ప్రకారం మిగతా వారికి వెలుసుబాటు ఉంటుందని స్పష్టం చేశారు. అదేవిధంగా జిల్లాలో మత్తు పదార్థాల రవాణాపై ఫోకస్ పెడుతున్నామని, దానిని నియంత్రించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. చోరీల కేసులలో త్వరితంగా పురోగతి చేసి. అన్ని కేసులను పరిష్కరిస్తామన్నారు. దీంతోపాటు తెలంగాణ-కర్ణాటక రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాల్లో కూడా శాంతి భద్రతలపై దృష్టి సారించడం జరుగుతుందన్నారు. తాండూరులో ట్రాఫిక్ పోలీస్టేషన్ ఇప్పటికే మంజూరు కావడం జరిగిందని, ట్రాఫిక్ పోలీస్టేషన్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించేలా జిల్లా కలెక్టర్ కు నివేధిక అందిస్తామన్నారు. తాండూరు డీఎస్పీ బాలకృష్ణారెడ్డితో కలిసి పోలీస్టేషన్ లోని పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ లో ఉన్న వసతులను పరిశీలించారు.తాండూర్ పట్టణంలో శాంతి భద్రతల పరిస్థితులు, నేరాలు వంటి అంశాలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తాండూరు పట్టణ సీఐ సంతోష్ కుమార్, ఎస్ఐ కాశినాథ్, సిబ్బంది ఉన్నారు.

## రైతు బంధుపై రైతుల నుంచి సలహాలు, సూచనలు

**ఖానాపూర్, జులై 1(ప్రజాస్వరం) :**


రైతువేదికలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో సోమవారం మహాజన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడీఏ వీణ మాట్లాడుతూ రైతుభరోసా పథకం ఎలా అమలు చేస్తే ప్రయోజనం చేకూరుతుందో రైతుల నుంచి సలహాలు, సూచనలు స్వీకరించారు. వాటిపై నివేదిక ప్రభుత్వానికి పంపిస్తామన్నారు. ఏపీపీ ఆప్కొ గజ్జరాం యాదవ్, ఏవో సోమలింగా రెడ్డి, పీఏసీఎస్ లను చైర్మన్ సట్ల గజ్జరాం, సీఈఓ నాగభూషణం, డైరెక్టర్లు పాల్గొన్నారు



# మృణాల్ గ్లామర్‌కి ఒక లెక్క ఉందంతే..!

సీతారామం తో తెలుగు తెరకు పరిచయమైన మృణాల్ ఠాకూర్ బాలీవుడ్ లో తనకున్న బోల్డ్ ఇమేజ్ కి దూరంగా ఇక్కడ సినిమాలు చేస్తుంది. సీతారామం, హాయ్ నాన్న రెండు సినిమాలు చేసి రెండితో హిట్లు అందుకున్న మృణాల్ ఠాకూర్ ఓ పక్క సినిమాలతో పాటు గ్లామర్ షోలో రెచ్చిపోతుంది.ముఖ్యంగా ఫోటో షూట్స్ తో అడ్డు గోడలను చెరిపేసి అమ్మడు చేస్తున్న రచ్చ అంతా ఇంతా కాదు. మృణాల్ ఫోటో షూట్ చేస్తే చాలు అలా వైరల్ అయిపోతున్నాయి. కెరీర్ లో సినిమాలతో పాటు ఫోటో షూట్స్ తో కూడా మెప్పిస్తుంది అమ్మడు. లేటెస్ట్ గా ఫేస్ మేగజైన్ కోసం మృణాల్ క్రేజీ ఫోటో షూట్ చేసింది. ఆ ఫోటో షూట్ చూసిన వారెవరైనా మృణాల్ గ్లామర్ కి ఫిదా అవ్వకుండా ఉండలేరు. తెర మీద నటిగా తనని తాను ప్రూవ్ చేసుకుంటూ వస్తున్న అమ్మడు ఫోటో షూట్ అంటే చాలు గ్లామర్ షోతో రెచ్చిపోతుంది. ఆమె చేస్తున్న ఈ షో ఆమెకు మరింత మైలేజ్ వచ్చేలా చేస్తుంది. ఫేస్ మేగజైన్ కోసం మృణాల్ చేసిన ఈ క్రేజీ ఫోటో షూట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. దేవరకొండ హీరోతో చేసిన ది ఫ్యామిలీ స్టార్ తో నిరాశపరచిన మృణాల్ రిజల్ట్ ఎలా ఉన్నా సినిమాలో అమ్మడి యాక్టింగ్ కి మంచి మార్కులే పడ్డాయి. తెలుగులో నెక్స్ట్ సినిమా డిస్కషన్స్ లో ఉన్నాయి. ఐతే బాలీవుడ్ లో మాత్రం మృణాల్ ఠాకూర్ కి తను కోరుకుంటున్న ఆఫర్లు రావట్లేదు.

## రోబో 2.0 అందుకే వదులుకున్నా..



భాషకు సంబంధం లేకుండా దేశవ్యాప్తంగా ప్రత్యేకమైన గుర్తింపును సంపాదించుకున్న లోకనాయకుడు కమల్ హాసన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రస్తుతం ఆరు పదుల వయసులో కూడా వరుసగా సినిమాలు చేస్తూ ఆయన బిజీ బిజీగా ఉంటున్నారు అని చెప్పాలి. ఇంకా యంగ్ హీరోలకు సైతం సాధ్యం కాని రీతిలో ఎన్నో అద్భుతమైన విన్యాసాలు చేస్తూ పాత్రల్లో ఆయన ఒదిగిపోతున్న తీరు అభిమానులు అందరినీ కూడా మంత్రముగ్ధుల్ని చేస్తుంది ఆడంలో ఎలాంటి సందేహం లేదు. కాగా ఇప్పుడు వరుస సినిమాలతో ప్రేక్షకులు ముందుకు వస్తున్నారు ఆయన. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో దొరకెక్కిన కల్కి మూవీలో ఒక కీలక పాత్రలో కనిపించారు కమల్. ఇక కల్కి పార్ట్ 2 లో కూడా మరింత ఎక్కువ సమయం పాటు కమల్ హాసన్ పాత్ర ఉండబోతుంది అన్నది తెలుస్తుంది. అయితే మరికొన్ని రోజుల్లో శంకర్ దర్శకత్వంలో వచ్చిన భారతీయుడు 2 అనే సినిమాతో ప్రేక్షకులు ముందుకు రాబోతున్నాడు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమాకు సంబంధించిన ట్రైలర్ అభిమానులందరిలో కూడా అంచనాలను పెంచేసింది అని చెప్పాలి. ఇకపోతే ఇటీవలే ఒక ప్రమోషన్ ఇంటర్వ్యూలో పాల్గొన్న కమల్ హాసన్ రజనీకాంత్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన రోబో సినిమా గురించి షాకింగ్ విషయాలను చెప్పుకొచ్చాడు. రజనీకాంత్ హీరోగా నటించిన రోబో సినిమాలో హీరో పాత్రకు ముందుగా తనని ఎంపిక చేసినట్లు హీరో కమల్ హాసన్ చెప్పుకొచ్చాడు. ఆ సమయంలో లుక్ టెస్ట్ కూడా పూర్తయింది అంటూ తెలిపాడు.

## పోలీసుల వేట ఎవరి కోసం?



పోలీసుల వేట ఎవరి కోసం?హీరో విజయ్ ఆంటోని నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తుఫాన్'. ఈ సినిమాను ఇన్ఫినిటీ ఫిల్మ్ వెంచర్స్ బ్యానర్ పై కమల్ బోరా, డి.లలితా, బి.ప్రదీప్, పంకజ్ బోరా నిర్మిస్తున్నారు. పొయెటిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ జోనర్‌లో ఈ సినిమాను రూపొందిస్తున్నారు దర్శకుడు విజరు మిల్టన్. ఈ సినిమాను జూలైలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు తీసుకురానున్నారు. ఈ నేపథ్యంలో శనివారం చిత్ర ట్రైలర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు. 'ఎవరి గతంలో లేని, మరొకరి భవితగా మారిన ఓ వ్యక్తి కథ ఇదని ట్రైలర్‌లో చెప్పారు. తనకు ఎవరూ తెలియని ఓ ప్రాంతంలోకి వెళ్లి ఎవరూ తనను గుర్తుపట్టకుండా జాగ్రత్తపడుతుంటాడు హీరో విజరు ఆంటోని. అతన్ని తన చీఫ్ శరత్ కుమార్ గైడ్ చేస్తుంటాడు. హీరోను ఓ కుటుంబం ఆదరిస్తుంది. మరోవైపు పోలీస్ అధికారి మురళీ శర్మ.. హీరో కోసం వేట సాగిస్తుంటాడు. ఇంతకీ ఎవరి గతంలోలేని హీరో గతమేంటి? అతని కోసం పోలీసుల వేట ఎందుకు సాగుతోంది?, కొత్త ప్రాంతంలో తనను ఆదరించిన కుటుంబం కోసం హీరో ఏం చేశాడు అనేది ట్రైలర్‌లో ఇంట్రెస్టింగ్‌గా చూపించారు. సినిమాటోగ్రఫీ, బ్యూటిఫుల్ లొకేషన్స్, పవర్ ఫుల్ యాక్షన్ సీక్వెన్సులు, విజరు ఆంటోనీ ఇంటెన్స్, ఎమోషనల్ పర్‌ఫార్మెన్స్ ఆకట్టుకుంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజైన పాటలకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ట్రైలర్ కూడా ఇన్‌స్టంట్‌గా ఆడియెన్స్‌కు రీచ్ అయ్యేలా ఆసక్తికరంగా ఉంది అని చిత్ర యూనిట్ తెలిపింది.



## క్షమాపణలు చెప్పిన సమంత..?

సాధారణంగా సెలబ్రిటీలు ఏదైనా యాడ్స్ చేశారంటే చాలు అభిమానులు తెగ వాటిని ఉపయోగిస్తూ ఉంటారు.. అయితే యాడ్స్ చేసేటప్పుడు సెలబ్రిటీలు మేమే వాడుతున్నాం అన్నట్టుగా తెలియజేస్తూ ఉంటారు.నిజంగానే వాడుతుంటారంటే అలాంటిదేమీ లేదని కూడా చెప్పవచ్చు.. కేవలం డబ్బులు తీసుకుంటారు తామే వాడుతున్నాం అన్నట్లుగా నటిస్తూ ఉంటారు. అయితే గతంలో ఇవన్నీ బాగానే ఉండేవి.. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో చెడు వ్యాసనాలకు సంబంధించి, ప్రజలకు ఏదైనా హాని కలిగించేటువంటి వాటిని ప్రమోట్ చేస్తే కేసులు వంటివి అవుతూ ఉన్నాయి. సోషల్ మీడియా యుగం అయినప్పటికీ ఇప్పుడు ఇలాంటి వాటిపైన ఎక్కువగా ప్రశ్నిస్తూ ఉన్నారు.. దీంతో ఇలాంటి ఒక ప్రశ్నకే హీరోయిన్సమంత క్షమాపణలు చెప్పడం కూడా జరిగింది. గతంలో తెలియక తప్పులు చేసే క్షమించండి.. సమంత ఒక నెటిజన్ ప్రశ్నకు సమాధానాన్ని తెలిపింది.. గతంలో తాను తప్పులు చేసిన మాట నిజమే.. కానీ అవి తెలిసి చేసినవి కాదు.. వాటి గురించి తెలిశాక ఆ ట్రాన్స్ ప్రమోషన్లను సైతం ఆపేశానని తెలిపింది. ప్రస్తుతం తాను ఏదైతే చేస్తున్నదో వాటిని మాత్రమే ప్రమోట్ చేస్తున్నానంటూ సమంత వెల్లడించింది. ఆరోగ్యానికి హానికరమైన బ్రాండ్లను సైతం ఎందుకు ప్రమోట్ చేశారంటూ సోషల్ మీడియాలో ఒక నెటిజన్ అడిగినటువంటి ప్రశ్నకు సమాధానంగా.. సమంత ఈ క్షమాపణలను తెలియజేసిందట.. అయితే సమంత గతంలో చేసిన ఒక యాడ్ గురించి ఇలా చెప్పినట్లుగా తెలుస్తోంది.

## ఆ ఇద్దరి కోసమే కల్కి చేశాను



తెలుగు సినీ పరిశ్రమలో మంచి గుర్తింపు కలిగిన హీరోలలో విజయ్ దేవరకొండ ఒకరు. ఈయన ఇప్పటివరకు ఎన్నో సినిమాలలో నటించి తనకంటూ టాలీవుడ్ ఇండస్ట్రీలో ఒక మంచి గుర్తింపును సంపాదించుకున్నాడు. ఇకపోతే తాజాగా ఈ నటుడు రెబల్ స్టార్ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన కల్కి 2898 %ూణ% సినిమాలో ఓ చిన్న పాత్రలో నటించాడు. ఈయన ఈ సినిమాలో నటించింది చిన్న పాత్రలోనే అయినప్పటికి ఈ పాత్ర ద్వారా ఈ సినిమాకు మంచి క్రేజ్ వచ్చింది. ఇకపోతే తాజాగా విజయ్ దేవరకొండ పాత్రికేయులతో మాట్లాడాడు. అందులో భాగంగా ఈయన కల్కిసినిమా గురించి కొన్ని ఆసక్తికరమైన విషయాలను చెప్పాడు. విజయ్ దేవరకొండ మాట్లాడుతూ ... కల్కిసినిమానాగ్ అశ్విన్ , ప్రభాస్ అన్న కోసమే చేశాను. కల్కి మూవీలో నేను చేసింది చిన్న పాత్ర అయినప్పటికీ దానికి జనాల నుండి మంచి రెస్పాన్స్ లభిస్తుంది. ఈ సినిమా అద్భుతమైన టాక్ ను తెచ్చుకొని సూపర్ సాలిడ్ కలెక్షన్లను వసూలు చేస్తుంది. ఈ మూవీ బ్లాక్ బస్టర్ విజయాన్ని అందుకుంటుంది అని విజయ్ దేవరకొండ చెప్పుకొచ్చాడు. ఇకపోతే విజయ్ తన కెరియర్ ప్రారంభం అయిన సమయంలో నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఎవడే సుబ్రహ్మణ్యం సినిమాలో ఓ కీలకమైన పాత్రలో నటించాడు. ఈ మూవీ ద్వారా ఈయనకు మంచి గుర్తింపు లభించింది.

Edited, Printed, Published and Owned by Puram Maheshwar, Printed at Hari Hara Art Printers, H.No.6-1,85, Toopran, Medak (Dist) Telanagana 502336. Published at H.No. 4-50/18, Kallakal (Vill), Kallakal (Po), Manoharabad (M), Medak (Dist), Telangana 502336. Editor Puram Maheshwar. RNI No. TELTEL/2006/17154